కోర్టు పరిసరాలు శుభ్రంగా ఉంచండి



జిల్లా కోర్టులో స్వచ్ఛతా హీ సేవలో జిల్లా జడ్జి పార్థసారథి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి తదితరులు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: కోర్టు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ శాఖ సిబ్బంది కలిసి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం చేపట్టారు. జిల్లా కోర్టు ఆవరణలో అపరిశుభ్రంగా ఉన్న వాటిని గుర్తించి శుభ్రపరిచేందుకు జిల్లా జడ్జి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఉదయం నుంచే సిబ్బందితో పాటు న్యాయమూర్తులు, న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయా కార్యాలయాల్లో పేరుకుపోయిన రికార్డులను పరిశీలించి గదులకు తరలించారు. ఇక నుంచి కోర్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపడతామని జిల్లా జడ్జి పార్థసారథి తెలిపారు. కక్షిదారులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి వి.ఎ.ఎల్.సత్యవతి, కె.నీలిమ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలావతి, బార్ కౌన్సిల్ సభ్యులు బ్రహ్మారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు, నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: వినియోగదారుల సౌకర్యార్థం ఆదివారం కూడా విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు ఏర్పాట్లు చేసినట్లు గుంటూరు సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు విజయకుమార్ తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వినియోగదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని సకాలంలో బిల్లులు చెల్లించి అపరాధ రుసుం నుంచి మినహాయింపు పొందాలని సూచించారు.

నైపుణ్య శిక్షణకు ప్రణాళిక



మాట్లాడుతున్న కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, చిత్రంలో ఎమ్మెల్యేలు రామాంజనేయులు, మాధవి, నసీర్ అహ్మద్, కలెక్టర్ నాగలక్ష్మి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో శనివారం జలవనరుల శాఖ, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరులోని వివిధ కంపెనీలతో చర్చించి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగపడే నైపుణ్యాభివృద్ధి సంస్థను గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా వదిలేసిందని పేర్కొన్నారు. జిల్లాలో డ్రెయిన్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో వరద వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. గుంటూరు ఛానల్, నల్లా, నల్లమడ వాగుల విస్తరణకు భూసేకరణపై గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి రైతుల అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ గుంటూరు ఛానల్, నల్లా, నల్లమడ డ్రెయిన్ల ఆధునికీకరణ ప్రతిపాదనలపై సమీక్షించామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు రామాంజనేయులు, నసీర్ అహ్మద్ గల్లా మాధవి మాట్లాడారు.

తిరుమల వెంకన్నకే విద్రోహమా..!

అపచారానికి నిరసనగా మహిళల ర్యాలీ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పవిత్ర క్షేత్రం తిరుమలలో..కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో వైకాపా పాలనలో జరిగిన అపచారాలకు నిరసనగా నారీ గళం, సనాతన ధర్మ పరిరక్షణ ఐకాస, బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరులో శనివారం ప్రదర్శన నిర్వహించారు. శ్రీవారి విగ్రహం ఊరేగిస్తూ..గోవింద నామస్మరణ చేస్తూ భక్తులు ప్రదర్శనలో పాల్గొన్నారు. న్యాయవాది ముత్తినేని శివలీల, గుంటుపల్లి యామని, సిరిపురపు శ్రీధర్ శర్మ మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ ప్రభుత్వంలో శ్రీవారి సేవా టిక్కెట్లు, ప్రసాదాల కాంట్రాక్టుల్లో అనేక అపచారాలు, అవినీతి చేశారు. జగన్ సతీ సమేతంగా ఏనాడూ తిరుమలకు రాలేదు. డిక్లరేషన్‌పై సంతకం చేస్తానని ప్రకటించాకే జగన్ తిరుమల కొండ ఎక్కాలి. అలా కాకుండా వెళ్లాలని ప్రయత్నిస్తే ధార్మిక, హిందూ సంఘాలు, స్వామీజీలతో కలిసి భక్తులు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచుమర్తి కల్పన, కొమ్మినేని అఖిల, దాసరి రాము, అనీషా, సుజాత, పద్మావతి, శబరి, చైతన్య, ఫణి, చందు తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారి విగ్రహాన్ని ఊరేగిస్తూ నిరసన ప్రదర్శనలో మహిళలు

అయ్యయ్యో.. మంగళగిరి!

- ఆర్థికంగా కుదేలైన కార్పొరేషన్
- స్పెషల్ గ్రాంటు ఇస్తామని చెప్పి చెయ్యిచ్చిన జగన్ సర్కారు
- బిల్లులు చెల్లించలేక కోర్టు చుట్టూ తిరుగుతున్న అధికారులు

ఈనాడు – అమరావతి

పిండి కొద్దీ రొట్టె అంటారు.. కానీ.. మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంటీఎంసీ) ఈ ప్రాథమిక సూత్రాన్ని విస్మరించింది. నిధుల్లేకపోయినా భారీగా పనులు చేపట్టి చివరకు గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుపోయింది. దీనికి ప్రధాన కారణం నాటి వైకాపా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి.. అప్పట్లో పని చేసిన మున్సిపల్ కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులే. పీకల్లోతు అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఎంటీఎంసీని ఎలా బయట పడేయాలో తెలియక ఉన్నతాధికారులు తలలు పట్టుకుంటున్నారు. రూ. 110 కోట్ల బిల్లుల కోసం గుత్తేదారులు కోర్టుకెళ్లడంతో ప్రస్తుత కమిషనర్ ఆలీంబాషా కోర్టు వాయిదాలకు హాజరు కావాల్సి వస్తోంది.

రూ. 100 కోట్లు హుళక్కే...

నాటి సీఎంవోలో చక్రం తిప్పిన అప్పటి వైకాపా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చెప్పినదాన్ని కార్పొరేషన్ అధికారులు గుడ్డిగా చేసుకుపోయారు. నిబంధనలు, మార్గదర్శకాలు, సాధ్యాసాధ్యాలను పట్టించుకోలేదు. అప్పట్లో మంగళగిరి, తాడేపల్లి వేర్వేరు పురపాలక సంఘాలుగా ఉండేవి. వైకాపా ప్రభుత్వం ఈ రెండింటిని కలిపి మున్సిపల్ కార్పొరేషన్ చేసింది. అభివృద్ధి పనుల కోసం రూ. వందల కోట్లు నిధులిస్తామంటూ ఆర్భాటం చేసింది. తీరా చూస్తే ఐదేళ్లలో మంజూరు చేసినట్టు కాగితాల్లో చూపించింది రూ. 119 కోట్లు. అందులోనూ వాస్తవంగా ఇచ్చింది రూ. 19 కోట్లే. అందుకే గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు.



మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్

★ ఆస్తిపన్ను, భవన నిర్మాణాల అనుమతుల ఫీజుల రూపేణా ఎంటీఎంసీకి వార్షికంగా వస్తున్న ఆదాయం రూ. 80 కోట్ల నుంచి రూ. 85 కోట్లు. నిర్వహణ వ్యయం కింద నెలకయ్యేది రూ. నాలుగైదు కోట్లు. సాలీనా మిగిలేది రూ. 30 కోట్ల నుంచి రూ. 40 కోట్లు. ఈ మొత్తంతోనే అత్యవసర పనులు చేపట్టాల్సి ఉంది.

★ అప్పటి ఎమ్మెల్యే ఆర్కే... నాటి సీఎం జగన్ మెప్పు కోసం గత సార్వత్రిక ఎన్నికలకు ఏడెనిమిది నెలల ముందు జనరల్ ఫండ్స్, స్పెషల్ గ్రాంటుతో రహదారులు, మురుగు కాలువలు, కల్వర్టుల నిర్మాణం వంటి అనేక పనులు చేపట్టారు. వీటికి ఎంబుక్కులు రికార్డు చేశాక గుత్తేదారులకు నెలల తరబడి బిల్లులు చెల్లించలేదు. విసిగిపోయిన గుత్తేదారులు కార్పొరేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకెళ్లారు.

★ ఆ పనులకు అంచనాలు ప్రతిపాదించిన ఇంజినీరింగ్ అధికారులు, కమిషనర్.. అందుబాటులో ఉన్న నిధులెన్ని? పనుల విలువ ఎంత? ఆరా తీసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. నాటి వైకాపా వీరభక్త అధికారులు కళ్లు మూసుకుని ముందుకెళ్లిపోయారు. నగరపాలక సంస్థను నిండా ముంచేసి.. చివరకు కోర్టు ఆగ్రహానికి గురయ్యారు.

విజిలెన్స్ విచారణ

2019-24 మధ్య వైకాపా హయాంలో చేపట్టిన అనేక పనులపై ఆరోపణలొచ్చాయి. పనుల్లో నాణ్యత లేదని, అంచనాలు పెంచేశారని, కొన్నింటిని అసంపూర్తిగా ఉండగానే అధికారులు బిల్లులు చెల్లించారన్న ఫిర్యాదులపై ప్రస్తుతం విజిలెన్స్ విచారణ జరుగుతోంది.

ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవరుపై అకారణంగా దాడి

ముగ్గురు యువకుల దౌర్జన్యం



భుజం జారిపోవడంతో నొప్పితో బాధపడుతున్న డ్రైవర్ గోపి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ముగ్గురు యువకులు ఆర్టీసీ బస్సు ఎక్కి డ్రైవర్‌పై దౌర్జన్యం చేయడంతో అతడి భుజం జారిపోయిన ఘటన దుగ్గిరాల మండలం చింతలపూడి వద్ద శనివారం సాయంత్రం జరిగింది. రేపల్లె నుంచి విజయవాడ వెళుతున్న అద్దె బస్సు.. చింతలపూడి వద్దకు రాగానే కళాశాల విద్యార్థులు ఎక్కేందుకు డ్రైవర్ సమ్మెట గోపి ఆపారు. అప్పటికే ముందు స్టేజిలో పావురాల బోనుతో ఎక్కిన వ్యక్తి వద్ద మద్యం వాసన విపరీతంగా వస్తుండడంతో ప్రయాణికులంతా గొడవ చేసి అతడిని బస్సు దించాల్సిందిగా కోరారు. మహిళా కండక్టర్ కూడా పరిశీలించి దిగాల్సిందిగా సూచించగా.. అతడు వినిపించుకోలేదు. డ్రైవర్ గోపి వచ్చి అతడిని దిగాల్సిందిగా సూచిస్తుండగా అదే సమయంలో బస్సు ముందు రోడ్డు మీద ఆటో ఆపి మద్యం మత్తులో ఉన్న తెనాలి మండలం మల్లెపాడుకు చెందిన ముగ్గురు యువకులు వచ్చి బస్సు ఆపావేంటి? తాగారంటున్నావేంటంటూ డ్రైవర్‌పై దాడి చేసి కొట్టడం మొదలు పెట్టారు. మద్యం సీసా, వారి ఆటోలో ఉన్న ఇనుపరాడ్డుతో సహా వచ్చి దౌర్జన్యం చేశారు. కండక్టర్ కృష్ణవేణి, మరో మహిళ, తోటి ప్రయాణికులు వారిని ఆపేందుకు ప్రయత్నించినా వినలేదు. డ్రైవర్‌ను కాళ్లు, చేతులు, ముఖం పట్టుకుని బలంగా గుంజారు. ఆయన చేయిని బస్సులోని ఇనుపరాడ్డు వైపు తిప్పి బలంగా లాగారు. దీంతో గోపి భుజం జారిపోయింది. కండక్టర్, మహిళ గట్టిగా అడ్డుపడి ఆపారు. లేకుంటే గోపికి ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదని కండక్టర్ చెబుతున్నారు. ఈ సమయంలో ట్రాఫిక్ ఆగిపోయింది. చేయి సహకరించకున్నా, నొప్పితో బాధపడుతూనే నెమ్మదిగా ఒంటి చేత్తోనే డ్రైవర్ బస్సును దుగ్గిరాల ఠాణా వరకు తీసుకొచ్చారు. తర్వాత కారులో తెనాలిలోని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. నిందితుల్లో ఇద్దరు తెనాలి గ్రామీణ మండలం మల్లెపాడుకు చెందిన కనపాల కిశోర్‌బాబు, కొలకలూరు నవీన్ కాగా.. ఒకరు కొల్లిపర మండలం అత్తోటకు చెందిన బేతపూడి కిశోర్‌గా పోలీసులు తెలిపారు. ఎస్ఐ వెంకటరవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతుల ఆదాయం పెంచేలా ప్రణాళికలు రూపొందించండి



అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, చిత్రంలో ఎమ్మెల్యే రామాంజనేయులు తదితరులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రైతులు ఆయా ప్రాంతాల్లో ఏ పంటలు సాగు చేస్తే ఉత్పత్తులు అధికంగా వచ్చి ఆదాయం మెరుగవుతుందనే వివరాలు తెలిపేలా ప్రణాళికలు నెల రోజుల్లో రూపొందించి అందజేయాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు. శనివారం విశ్వవిద్యాలయంలో సమీక్షా సమావేశాన్ని మంత్రి నిర్వహించి మాట్లాడారు. గత రెండేళ్లలో రైతులకు ఏం చేశారు? రానున్న రెండేళ్లలో ఏం చేయబోతున్నారు? అనే అంశాలపై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో మూడు డ్రోన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలోని రైతుల వివరాలు సేకరించి వారికి చెందిన భూముల్లో ఏ పంటలు సాగు చేస్తే ఎంత మేరకు దిగుమతులు వస్తాయి? ఏ వంగడాలు అనుకూలం? అనే వివరాలను రైతుల మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశాలు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆంగ్రూ ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి, పరిశోధన విభాగం సంచాలకుడు పి.వి.సత్యనారాయణ పరిశోధనలతో పాటు హరిత వ్యవసాయంపై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను వివరించారు. జిల్లా కలెక్టరు ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ఆంగ్రూ అధికారులు సాంకేతిక సహకారం అందజేస్తే ఎస్‌హెచ్‌జీ మహిళల ద్వారా పైలెట్ ప్రాజెక్టు విధానంలో పంటల సాగు చేసేలా చూస్తామని తెలిపారు. తాడికొండ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, బూర్ల రామాంజనేయులు మాట్లాడారు.


పరిపాలన భవనం పూర్తి చేయకపోవడంపై ఆగ్రహం

వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం సందర్శించిన పెమ్మసాని చంద్రశేఖర్‌కు వర్సిటీ అధికారులు నిర్మాణ పనుల గురించి చెబుతూ త్వరలోనే పూర్తవుతాయన్నారు. పదేళ్ల కిందట శంకుస్థాపన చేస్తే ఇప్పటికీ పూర్తి చేయకపోవడం ఏమిటని అధికారులను మంత్రి ప్రశ్నించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు పొందిన ఏపీఐఐసీకి చెందిన అధికారితోపాటు ఎస్టేట్ అధికారిని ఇంత కాలం ఎందుకు పూర్తి చేయలేదని నిలదీసి ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలన్నారు. ఒక టవర్ పనులు నెల రోజుల్లో పూర్తవుతాయని, రెండో టవర్ పనులు చేసేందుకు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని వీసీ, అధికారులు చెప్పారు. ప్రతిపాదనలు పంపితే నిధులు విడుదల చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం డ్రోన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. వర్సిటీ ప్రదర్శనశాలలో ఉంచిన వ్యవసాయ పరికరాలు, డ్రోన్ ద్వారా మందుల పిచికారీ పరిశీలించారు.

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.



RAMOJI FILM CITY®





సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.

రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.



హిందూ కళాశాల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయక అడ్డదిడ్డంగా వెళుతున్న వాహనాలు



అమరావతిరోడ్ శ్రీనగర్ కూడలిలో..



కొత్తపేట భగత్‌సింగ్ కూడలిలో..

సిగ్నల్స్ పనిచేయక.. అంతా గజిబిజి

గుంటూరు నగరంలో దాదాపు అన్ని కూడళ్లలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదు. నెలల తరబడి ఇదే పరిస్థితి. వీటికి సంబంధించిన గుత్తేదారు పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహనాల రాకపోకలను నియంత్రించే దారి లేక అస్తవ్యస్తంగా వెళ్తున్నాయి. రద్దీ సమయాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. గుత్తేదారుపై చర్యలు తీసుకుని సిగ్నల్స్‌ను త్వరలోనే బాగు చేయిస్తామని పురపాలక కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.

- ఈనాడు గుంటూరు


జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం



మాట్లాడుతున్న జిల్లా జడ్జి పార్థసారథి, వేదికపై డీఎల్ఎస్ఏ కార్యదర్శి లీలావతి, ఎస్పీ సతీష్‌కుమార్, ఏఎస్పీ రమణమూర్తి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ చొరవతో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యాయని, ఇందుకు అందరిని అభినందిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించిన నేర సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి లీలావతి మాట్లాడుతూ క్షణికావేశంతో జరిగిన కేసులను లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా సులభంగా పరిష్కారం చేసుకోవటానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ గంజాయి అమ్మకాలు, అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులపై నిఘా పెట్టాలని, ఎస్సీ, ఎస్టీ, అదృశ్యం, మహిళలకు సంబంధించిన నేరాలు, పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టిపెట్టి త్వరగా దర్యాప్తు చేపట్టాలని పేర్కొన్నారు. దొంగతనాలు అరికట్టాలని, రాత్రి గస్తీ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఏఎస్పీలు రమణమూర్తి, హనుమంతు, డీఎస్పీలు అజీజ్, జయరామ్ ప్రసాద్, రమేష్, జనార్దన్‌రావు, మల్లికార్జునరావు, సీతారామయ్య, సీఐలు నాగమల్లేశ్వరరావు, వెంకన్నచౌదరి, ఆర్ఐలు శ్రీనివాసరావు, బ్రహ్మానందం, సీసీ ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వేణుగోపాల్



వేణుగోపాల్‌ను సత్కరించిన రామలింగేశ్వరశాస్త్రి, రాధాకృష్ణమూర్తి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణం వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం గుంటూరులోని అర్చకసేవా సంఘం కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వరశాస్త్రి అధ్యక్షత జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వేణుగోపాల్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ సంఘం ఆశయాల సాధన కోసం పాటుపడతానని, అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు రాధాకృష్ణమూర్తి, రవికుమార్, కృష్ణమాచార్యులు, శేషుబాబు, జగన్‌మోహన్, శేషగిరిరావు, రాజేంద్రకుమార్, శేషాచార్యులు, ఆంజనేయులు, మల్లికార్జున శర్మ, రమణాచార్యులు, గోపీచంద్, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

53 మంది పోలీసులకు ప్రశంసాపత్రాలు



ఎస్పీ సతీష్‌కుమార్ నుంచి ప్రశంసాపత్రాలు స్వీకరిస్తున్న డీఎస్పీ సీతారామయ్య, సీఐలు వంశీధర్, గంగా వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, ఎస్సై వెంకటకృష్ణ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతిభ కనపరచిన 53 మంది పోలీసులకు శనివారం ఎస్పీ సతీష్‌కుమార్ నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. కీలక కేసులు ఛేదించిన, వరద ప్రాంతాల్లో కష్టపడి పనిచేసిన వారితోపాటు లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించిన, పగలు, రాత్రి ముమ్మర గస్తీ, సీసీటీఎన్ ప్రాజెక్టులో సమర్థంగా పనిచేసినవారిని రివార్డులు, ప్రశంసాపత్రాలకు ఎంపిక చేసి అందించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డుల మంజూరుకు ఆదేశం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో కౌలు రైతులను గుర్తించి వారికి సీసీఆర్‌సీ కార్డులు మంజూరు చేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. శనివారం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సమావేశంలో వరద సహాయక చర్యలపై జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించారు. పెమ్మసాని మాట్లాడుతూ వరదకు నష్టపోయిన రైతులకు రోజుల వ్యవధిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పరిహారాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. జిల్లా, మండల స్థాయిలోనూ కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ సహాయాన్ని ఎమ్మెల్యేల ద్వారా అందజేయాలన్నారు. తాడికొండ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, బూర్ల రామాంజనేయులు, కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడారు. జిల్లా సంయుక్త కలెక్టరు ఎ.భార్గవ్ తేజ వరదలకు నష్టపోయిన పంటలు, పశువులు, బాధితులకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, బాధితుల బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ గురించి వివరించారు. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడిన పెమ్మసాని వరదల సమయంలో జిల్లా యంత్రాంగం సమష్టిగా పనిచేసి బాధిత ప్రజలకు సేవలు అందజేసిందని అభినందించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఆంగ్రూ ఉప కులపతి ఆర్.శారద జయలక్ష్మీదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఐదు మండలాల్లో స్వల్ప వర్షపాతం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు ఐదు మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదైంది. జిల్లా సగటు 1.3 మిల్లీ మీటర్లుగా నమోదు కాగా, గుంటూరు తూర్పు 7.2, పెదకాకాని 7, వట్టిచెరుకూరు 4.8, తాడికొండ 4.2, గుంటూరు పశ్చిమ 0.2 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది.

వృద్ధుడి ప్రాణం హరించిన మురికి కూపం

కాలికి ఇన్‌ఫెక్షన్‌తో మృతి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: లోతట్టు ప్రాంతంలోని ఓ ఇంటిలోకి తరచూ వర్షం నీరు, మురుగు చేరడంతో అందులో నివసిస్తున్న వృద్ధుడు అనారోగ్యం పాలై ప్రాణాలకు ముప్పు వాటిల్లిన ఉదంతం ఇది. బాధితుల కథనం ప్రకారం... స్థానిక నెహ్రూనగర్ 6వ వీధిలోని ఓ ఇంటిలో ఉప్పుగుంట్ల నారాయణ (81) ఎన్నో ఏళ్లుగా అద్దెకు ఉంటున్నారు. ఆయనకు భార్య కొండమ్మ, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. తోపుడు బండిపై సోడాలు అమ్ముకుంటూ ముగ్గురు పిల్లలను పెంచి పెద్దచేసి వివాహాలు చేశారు. వారు వేరుగా ఉంటున్నారు. దశాబ్దాలకాలం నాటి ఇల్లు కావడంతో కొంచెం లోతట్టు ప్రాంతంలో ఉంటోంది. నగరంలో వర్షం పడిందంటే ఆ ఇంట్లోకి తప్పనిసరిగా మురుగు వెళ్లాల్సిందే. ఆ ప్రాంతంలో తాగునీటి పైపులు లీకయినా, డ్రైనేజి పొంగిపొర్లినా మురుగు చేరుతుంది. భార్యను పిల్లల ఇంటికి పంపించి నారాయణ మాత్రం ఆ ఇంట్లోనే తలదాచుకునేవాడు. మంచంపై కుర్చొని, వంట సామగ్రి ఎత్తుగా ఉండే గాబులపై పెట్టుకొని జీవనం సాగించేవాడు. కొవిడ్ సమయం నుంచి సోడా బండి ఆపేశాడు. పిల్లలు తల్లిదండ్రుల పోషణ చూస్తున్నారు. ఈ నెల 1వ తేదీన కురిసిన వర్షానికి ఆ ఇంట్లోకి మురుగు వచ్చింది. నాలుగు రోజులు కాలు దురదగా ఉండటంతో 6వ తేదీన పిల్లలు నారాయణను ఆర్‌ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. మందులు వాడుతుండగా పుండులాగా రావడంతో 20వ తేదీ గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు చూడగానే మురుగులో ఉండటంతో కాలుకు ఇన్‌ఫెక్షన్ వచ్చింది. కాలు కొంతభాగం తీసివేయాల్సి ఉంటుందని చెప్పారు. మేం భయపడి కొత్తపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించామని, కాలుకు ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, ఆపరేషన్ చేసి కొంత కండ తీస్తే తగ్గిపోతుందని, అప్పటికీ తగ్గకపోతే కాలు తీసివేయాలని వైద్యులు చెప్పారని ఆయన కుమారుడు సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆపరేషన్ చేసి కండ తీసిన తర్వాత నారాయణ చనిపోయారు.. ఆ మురుగు వలనే మా నాన్న ప్రాణాలు పోయాయని, మాలాగా మరొకరికి ఇలా జరగకుండా చూడాలని, మాకు న్యాయం చేయాలని కుమారుడు వేడుకున్నారు.



వర్షంవస్తే ఈ ఇంటిలో మురుగునీరు ఇలాగే..



నారాయణ (పాతచిత్రం)

ఖండాంతరాల్లో హిందీ ఉపాధ్యాయుడి ఖ్యాతి



అవార్డు అందుకుంటున్న బాజీ

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : యూఏఈలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాపట్లకు చెందిన షేక్ బాజీ 2024 టీచర్స్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నారు. యూఏఈలోని అజ్మాన్‌లో భారత ప్రభుత్వంతో కలిసి భారత దౌత్య కార్యాలయం, దుబాయ్ సహకారంతో ఇండియన్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో బాజీకి అవార్డును శనివారం అందచేశారు. సృజనాత్మక, నవ్యతతో కూడిన ఆలోచనలతో పాఠ్యాంశాల బోధనలో అసాధారణ సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. గత ఎనిమిదిన్నరేళ్లుగా బాజీ యూఏఈలో భారతీయ విద్యార్థులకు హిందీ బోధిస్తున్నారు. ఈ అవార్డును భారతదౌత్య కార్యదర్శి సతీష్‌కుమార్ శివన్, సీబీఎస్ఈ ఆర్వో, సీఓఈ డైరెక్టర్ రామ్‌శంకర్ బాజీకి అవార్డును ప్రదానం చేశారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు గ్రామానికి చెందిన బాజీ కుటుంబ సభ్యులు గత పదేళ్లుగా బాపట్లలో స్థిరపడ్డారు.

విద్యార్థినుల ఉపకార వేతనాలకు రూ.6 లక్షల విరాళం



గోరంట్ల పున్నయ్య చౌదరికి చెక్కు అందజేస్తున్న కొండూరు సుశీలాంబ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కమ్మజన సేవా సమితి వసతిగృహంలోని విద్యార్థినులకు ఉపకార వేతనాలు అందజేసే నిమిత్తం ప్రభుత్వం డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ కొండూరు సుశీలాంబ రూ.6 లక్షలు విరాళం అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కును సమితి కోశాధికారి గోరంట్ల పున్నయ్య చౌదరికి ఇచ్చారు. సుశీలాంబ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు రాజ్యలక్ష్మమ్మ, రాఘవరావు జ్ఞాపకార్థం విరాళం ఇచ్చామన్నారు. రూ.6 లక్షలను మూలనిధి కింద జమచేసి, దానిపై వచ్చే వడ్డీతో ఉపకార వేతనాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్‌యూ విశ్రాంత రిజిస్ట్రార్ రావెల సాంబశివరావు, సమితి పాలకవర్గ సభ్యులు పెద్ది సాంబశివరావు, విశ్రాంత ప్రిన్సిపల్ గడిపూడి వెంకటరాయుడు, తెదేపా నాయకులు గడ్డిపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 126, రిటైల్ ధర - 148, చికెన్ విత్‌స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్ - 244.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -121 రిటైల్ ధర 143 చికెన్ విత్ స్కిన్ - 207, చికెన్ స్కిన్‌లెస్ - 236.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.

విద్యార్థుల ఘర్షణ

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బ్యాచ్‌లర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విభాగంలో ముగ్గురు విద్యార్థులు ఘర్షణకు దిగారు. వారిలో ఓ విద్యార్థి 100కి డయల్ చేయడంతో పెదకాకాని పోలీసులు వచ్చారు. విద్యార్థులను మందలించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు సమస్యను పరిష్కరించాలని చెప్పి పోలీసులు వెళ్లిపోయారు. అనంతరం ఓఎస్‌డీ రవికుమార్, బ్యాచ్‌లర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి శేఖర్ విద్యార్థులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. సంవత్సరంన్నర నుంచి వీరి మధ్య ఆధిపత్య పోరు జరుగుతున్నట్లు అధ్యాపకులు గుర్తించారు. వీటికి తోడు వసతిగృహంలో సీనియర్లు తమను నిత్యం వేధిస్తున్నారని, రెసిడెన్షియల్ వార్డెన్లు పట్టించుకోవడంలేదని చెప్పారు. విభాగంలో ఇద్దరు విద్యార్థినుల వల్లే ఈ ఘర్షణలు జరుగుతున్నాయని కౌన్సెలింగ్‌లో పాల్గొన్న అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనపై ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్‌ను వివరణ కోరగా ఘర్షణ పడ్డ విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి జాగ్రత్తలు చెప్పి పంపించామన్నారు. మరోసారి ఇలాంటి తప్పులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రేమ వ్యవహారంలో యువకుడి బలవన్మరణం

యువతి తరఫు బంధువులు బెదిరించడంతో దుర్ఘటన

పట్టాభిపురం: ప్రేమ వ్యవహారంలో యువతి తరఫు పెద్దలు బెదిరించడంతో భయపడిన యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పొన్నూరు మండలం తాళ్లాయపాలెంకు చెందిన పోకల శ్రీనివాసరావు(22) కంప్యూటర్ నేర్చుకుంటూ అరండల్‌పేటలోని ఒక గదిలో నివాసం ఉంటున్నాడు. అతను ఒక యువతిని ప్రేమించాడు. ఇద్దరూ మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం యువతి తల్లిదండ్రులకు తెలిసింది. యువతి తరఫు బాబాయిలు గుంటూరు వచ్చి శ్రీనివాసరావును బెదిరించారు. మనస్తాపం చెందిన ఆ యువకుడు ఈనెల 24న పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పటి నుంచి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

15 రోజుల్లో పరిహారమిచ్చిన ఘనత చంద్రబాబుదే



ఎర్రబాలెం: మాట్లాడుతున్న జయసత్య

ఎర్రబాలెం(మంగళగిరి), న్యూస్‌టుడే: వరదల్లో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు పక్షం రోజుల్లోనే పరిహారమిచ్చి దేశం గర్వించే విధంగా చంద్రబాబు పనిచేశారని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలం ఎర్రబాలెంలో నగరపాలక డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు, పార్లమెంటు ఎస్సీసెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్ బాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


నూతక్కి: ప్రసంగిస్తున్న అబద్దయ్య

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

నూతక్కి(మంగళగిరి): పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పద్మశాలీయ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. మండలం నూతక్కిలో అడిషనల్ కమిషనర్ శకుంతల అధ్యక్షత నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. పౌర సరఫరాల సంస్థల డైరెక్టర్ పార్థసారథి, మండల పార్టీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీ సూర్యనారాయణప్రసాద్, జనసేన గ్రామ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారితో ఆటలొద్దు



కొర్నెపాడులో పూజలు చేస్తున్న రైతుసేన సభ్యులు

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీరును నిరసిస్తూ కొర్నెపాడులో భక్తులు బొడ్రాయికి బిందెలతో నీరు పోసి సంప్రోక్షణ చేశారు. వేంకటేశ్వర స్వామితో ఆటలొద్దని తెలుగు రైతు సేన అధ్యక్షుడు చిరుకూరు విజయ్‌కుమార్, వెంకయ్య, మండల జనసేన కార్యదర్శి మార్కండేయులు, ఉప సర్పంచి అంకమ్మరావు లు ఉన్నారు.

జిల్లా వైద్య బృందం పర్యటన

తుళ్లూరు, న్యూస్‌టుడే: గతంలో అనంతవరం, వడ్డమాను గ్రామాల్లో గతంలో డెంగీ కేసులు వెలుగు చేసిన నేపథ్యంలో వైద్య బృందం శనివారం పర్యటించింది. వడ్డమానులో గతంలో డెంగీ బారిన పడి కోలుకున్న బాలుడిని పరీక్షించి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ఎం.రవీంద్రనాయక్, ఎస్.స్ఫూర్తి, సాయి శ్రీనివాస్, ఎస్.సుగుణ, వి.వరప్రసాద్, జిల్లా మలేరియా అధికారి సుబ్బారావు, మెడికల్ ఎస్‌యూవో శేషగిరిరావు శ్రీనివాసరావు, నరసింహారావు, నాగమ్మ, కరీం, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీజీ విద్యార్థులకు ట్రోఫీ



షీల్డ్ అందజేస్తున్న వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటర్ విష్ణువర్ధన్‌రావు

మంగళగిరి, న్యూస్‌టుడే: మండలం చినకాకాని ఎన్నారై మెడికల్ కళాశాలలో క్రీడోత్సవం శనివారం ముగిసింది. విజేతలకు కళాశాల అడ్మినిస్ట్రేటర్ మండా విష్ణువర్ధన్‌రావు బహుమతి ప్రదానం చేశారు. పీజీ విద్యార్థుల బృందం ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ప్రమాదంలో మరణించిన జనరల్ సర్జరీ పీజీ విద్యార్థి డాక్టర్ పవన్‌కు ఈ ట్రోఫీ అంకితం చేశారు. డీన్ డాక్టర్ లక్ష్మీ, ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రబోధ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమారి చౌదరి, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, పీడీ గురునాథం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

తాడికొండ: మండలంలో మోతడక, నిడుముక్కల, బేజాత్‌పురం, రావెల, లచ్చనగుడిపూడి, ముక్కామల, పాములపాడు గ్రామాల్లో ఆదివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ రవికుమార్ తెలిపారు. తీగలు, కండక్టర్ల మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 నుంచి సాయంత్రం 6గం వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు.

విద్యుత్తు బిల్లుల చెల్లింపునకు అవకాశం

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఈ నెల 29న విద్యుత్తు వినియోగదారులు బిల్లులు చెల్లించేందుకు వీలుగా అన్ని విద్యుత్తు కార్యాలయాలు తెరిచి ఉంటాయని ఏఈ చిలకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

సమస్యల వలయం..

పల్లెల్లో సమస్యలపై గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపింది. ఐదేళ్లూ వీటిపై కన్నెత్తి చూడలేదు. దీనికితోడు ఇటీవల కురిసిన వర్షాలకు పలుచోట్ల రహదారులు, కల్వర్టులు మరింత దెబ్బతిన్నాయి. దీంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వమైనా తక్షణమే వీటిపై దృష్టి సారిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది.

పరిష్కరిస్తే ప్రయోజనం

పొంచి ఉన్న ముప్పు


కంతేరు రహదారిపై నాలుగు అడుగుల గుంత

తాడికొండ, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కంతేరు ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతింది. ఎర్రవాగు చిన్న వంతెనకు సమీపంలో నాలుగు అడుగుల కందకం ఏర్పడింది. ప్రయాణికులకు చిన్నపాటి గుంతలా కనిపిస్తున్నా అడుగు భాగాన రోడ్డు కింద సుమారు 5అడుగుల వెడల్పు, 4అడుగుల లోతులో కందకం ఏర్పడింది. ఈ మార్గంలో నిత్యం వందల మంది కూలీలు బతుకుతెరువు కోసం పనులకు ఆటో, బస్సుల్లో రాకపోకలు సాగిస్తుంటారు. వివిధ కళాశాలల బస్సుల్లో విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. ఆ సమయంలో కందకం కుంగితే ప్రాణాలకు ముప్పేనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

అప్రోచ్ రోడ్డుకు కోత


మేకలవాగు వంతెన వద్ద ఇదీ పరిస్థితి

వరగాని(పెదనందిపాడు), న్యూస్‌టుడే: వరగాని-గుంటూరు రహదారి మేకల వాగుపై వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దీంతో అప్పలరాజు చెరువు ప్రాంత పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. అప్రోచ్ రోడ్డు నుంచి వంతెన పైకి వెళ్లే మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్యను చీరాల నీటిపారుదల శాఖ ఈఈ మురళీకృష్ణ వద్ద ప్రస్తావించగా.. వంతెన అప్రోచ్ రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు.

కల్వర్టు నిర్మించరూ..


10 నెలల కిందట తవ్వి వదిలేశారిలా..

పెదనందిపాడు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ పాఠశాల ముందు దుకాణాల సముదాయం ఎదురుగా ఉన్న మురుగు కాలువ రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కొనుగోలుదారులు దుకాణాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 10 నెలల కిందట ఈ కాల్వపై ఉన్న బండలను పంచాయతీ అధికారులు తొలగించారు. అప్పటి నుంచి దానికి మరమ్మతులు చేయకుండా వదిలేశారు. దీంతో పట్ట పగలే దోమలు స్వైర్య విహారం చేస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ శ్లాబ్ కల్వర్టు నిర్మాణానికి జడ్పీ నుంచి రూ.3.40 లక్షలు 6 నెలల కిందట మంజూరయ్యాయి. అయినా నిర్మాణం జరగలేదు. ఇకనైనా నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి నాగయ్య వద్ద ప్రస్తావించగా.. శ్లాబ్ కల్వర్టు నిర్మాణానికి గుత్తేదారులెవ్వరూ ముందుకు రావడం లేదని ప్రత్యామ్నాయం ఆలోచించి కల్వర్టు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.


మంగళగిరి: జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అబద్దయ్య తదితరులు


మంగళగిరి సీపీఎం కార్యాలయంలో..


మంగళగిరి: దళిత విద్యార్థి సంఘం ప్రతినిధుల బహుమతుల పంపిణీ

జాషువా, భగత్‌సింగ్‌ల సేవలు మరువలేనివి


పెదనందిపాడు: జాషువా, భగత్ సింగ్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కమిటీ సభ్యులు

గుర్రం జాషువా, భగత్ సింగ్ జయంతి వేడుకలు శనివారం మంగళగిరి, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, సంస్థల, కమిటీల ప్రతినిధులు పాల్గొని ఆ మహనీయుల విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాషువా, భగత్‌సింగ్ సేవలను కొనియాడారు.

- న్యూస్‌టుడే బృందం


దుగ్గిరాలలో సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో..


ఫిరంగిపురం: జడ్పీ పాఠశాలలో జాషువా, భగత్‌సింగ్ చిత్రపటాలకు నివాళి


దుగ్గిరాల: తెదేపా కార్యాలయంలో..


తాడేపల్లి: రాత పుస్తకాలు అందుకున్నచిన్నారులతో సేవా సమితి ప్రతినిధులు

సేవలకు గుర్తింపు


వినోద్‌కుమార్

మంగళగిరి, న్యూస్‌టుడే: ఇటీవల వర్షాలు, వరదల సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకు మంగళగిరి పట్టణ సీఐ వినోద్‌కుమార్, గ్రామీణ ఎస్‌ఐ వెంకట్‌లకు ఎస్పీ శనివారం ప్రశంసా పత్రాలు అందజేశారు.

నందంకు అభినందన

దుగ్గిరాల, న్యూస్‌టుడే: పద్మశాలి సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్యను శృంగారపురానికి చెందిన నాయకులు శనివారం మంగళగిరిలో కలిసి సత్కరించారు. వారిలో యలవర్తి అంకమ్మయ్య, మొవ్వ చంద్రశేఖరరావు, యేమినేని కోటేశ్వరరావు, జూపల్లి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

మంగళగిరి: పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పర్వతం మధుసూదనరావును జనసేన పార్టీ కార్యాలయంలో చేనేత విభాగ రాష్ట్ర అధ్యక్షుడు చిల్లపల్లి శ్రీనివాసరావు, నాయకులు సత్కరించారు. తాడేపల్లి, దుగ్గిరాల మండలాల నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

మంగళగిరి: వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి మంత్రి నారా లోకేశ్ కృషితో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరయ్యాయి. చిర్రావూరుకు చెందిన పాండురంగారావుకు రూ.50 వేలు, వడ్డేశ్వరంలోని అమరలాలుకు రూ.40వేలు, ఆనందరావుకు రూ.27,348, పెనుమాకకు చెందిన హేమంత్‌రెడ్డికి రూ.30వేలు, ఉల్లిరాకు రూ.35,919 చెక్కులను వేర్వేరుగా శనివారం ఆయా గ్రామాల నాయకులు అందజేశారు.

ఉత్సాహంగా స్వచ్ఛతే సేవ

తాడేపల్లి: మంగళగిరి, తాడేపల్లి నగరపాలక పరిధిలోని కుంచనపల్లిలో కమిషనర్ అలీంబాషా పర్యవేక్షణలో శనివారం స్వచ్ఛతే సేవ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ [illegible] వరకు జరిగే కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది ఆయా ప్రాంతాలను శుభ్రపరచాలని సూచించారు.

నడింపాలెం(ప్రత్తిపాడు): నడింపాలెంలో బహిరంగ మలవిసర్జన చేస్తే జరిమానా విధిస్తామని పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజా చెప్పారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకుని వినియోగించాలని సూచించారు. గ్రామ ఇన్‌ఛార్జి సర్పంచి కుమారి, మండల రిసోర్స్ పర్సన్ శ్రీనావాసరావు, జడ్పీ ఉన్నత పాఠశాల కమిటీ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, ఐటీసీ, ఫినిష్ సొసైటీ జిల్లా సమన్వయకర్తలు ఉమా మహేశ్వరి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రోబోటిక్స్ హాకథాన్


కంప్యూటర్‌సైన్స్ కార్యక్రమంలో విద్యార్థులు

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: మండలంలోని వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు 36గంటల రోబోటిక్స్ హాకథాన్ నిర్వహించారు. మొత్తం 39 బృందాలు, 36గంటలు హాజరై అనేక నూతన ఆవిష్కరణలపై ఆలోచనలు చేశారు. హాకథాన్ల వ్యవస్థాపకుడు మహన్, కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి శేఖర్‌లు ప్రసంగించారు. ప్రిన్సిపల్ పి.బాబు, సంచాలకులు హరిబాబు, సీఎస్‌ఈ విభాగ అధిపతి రమేష్‌లు పాల్గొన్నారు.

పోటీల్లో ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ఛైర్మన్ పెరుమాళ్లు, ప్రిన్సిపల్ అప్పారావు

పుల్లడిగుంట(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలల మధ్య జరిగిన పోటీల్లో పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా కళాశాల విద్యార్థినులు సత్తాచాటారు. ఆదివారం శనివారం జరిగిన పోటీల్లో ద్రవణ ద్వితీయ స్థానం సాధించింది. వీవీఐటీలో జరిగిన డైవ్ ఇన్ థాట్స్ పోటీలో మలినేని విద్యార్థినుల బృందం 2, 4, 5 స్థానాలు సాధించారు. కళ్లం హరినాథ్‌రెడ్డి సంకల్ప ఏఐటీలో ద్వితీయ, ఏఐఎంఎల్‌లో తృతీయ స్థానాలు సాధించారు. మంజీర, తేజశ్వి నీల బృందాలు పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్‌లలోనూ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. వీరిని కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు, ప్రిన్సిపల్ జెట్టి అప్పారావులు ప్రత్యేకంగా అభినందించారు.

రాత పుస్తకాల పంపిణీ


విద్యార్థులతో రామనాథం వీరభద్రరావు తదితరులు

మంగళగిరి, న్యూస్‌టుడే: స్థానిక వీవర్స్ కాలనీ మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శాస్త్రి బామ్ యాజమాన్యం సమకూర్చిన రాతపుస్తకాలను రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ మంగళగిరిశాఖ ప్రతినిధులు శనివారం పంపిణీ చేశారు. యాజమాన్యం తరఫున ప్రతినిధులు రామనాథం వీరభద్రరావు, పద్మజారాణి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని కృష్ణమూర్తి, టీచర్స్ యూనియన్ ప్రతినిధులు ఉపాసమూర్తి, సాలార్‌బేగం, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు, న్యూస్‌టుడే: వాసవీ క్లబ్ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక వాసవీ (వనిత) క్లబ్ ఆధ్వర్యంలో విద్యాసాగర్ గుప్తా, వనజ దంపతుల సహకారంతో స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు ఉమాదేవి, కోశాధికారి పార్వతి, సభ్యులు ఉన్నారు.

వివాహితుడి ఆత్మహత్య

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి కొత్తపేటలో శుక్రవారం రాత్రి వివాహితుడైన గంజి కార్తీక్(33) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పట్టణ పోలీసులు శనివారం తెలిపారు. గత రెండేళ్లుగా మద్యానికి బానిసై కార్తీక్ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు. ఇంట్లో చిన్నారులు అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

30న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఈ నెల 30న గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద అఖిల భారత డిమాండ్స్ డే పురస్కరించుకుని సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు రాజధాని డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఎం.రవి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞానమందిరం నుంచి ప్రదర్శనగా కలెక్టరేట్‌కు చేరుకుని నిరసన తెలుపుతామని తెలిపారు.

వైకాపా నాయకుల పూజలు

మంగళగిరి : రాజకీయ లబ్ధి కోసం సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూను అడ్డుపెట్టుకుని ఆలయ పవిత్రత దెబ్బతీసే విధంగా వ్యాఖ్యానిస్తున్నారంటూ నిరసన తెలుపుతూ వైకాపా నాయకులు శనివారం మంగళగిరిలో శ్రీలక్ష్మీనరసింహ ఆలయంలో పూజలు చేశారు. నియోజకవర్గ వైకాపా బాధ్యుడు దొంతిరెడ్డి వేమారెడ్డి నాయకత్వంలో మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లపాడు(ప్రత్తిపాడు): నల్లపాడులోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకాపా నాయకులు పూజలు నిర్వహించారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

మేడికొండూరు, ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం, కొర్రపాడులో శనివారం గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 'మన ఇల్లు - మన గౌరవం' కార్యక్రమం జరిగింది. ఆ శాఖ ఏఈలు శ్రీనివాసరావు, దివ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పూర్తి కాని ఇళ్ల నిర్మాణాలను [illegible] తెలిపారు. 2025 మార్చి నాటికి పనులు పూర్తయితే ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని తెలిపారు.

తెనాలి

•తెనాలి •పొన్నూరు

వరద బాధితుల సహాయార్థం రూ.50 వేల విరాళం



ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు చెక్కు అందిస్తున్న వెంకటసుబ్బారావు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: దివంగత మండలపు అహల్య జ్ఞాపకార్థం శనివారం వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 వేల చెక్కును మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు స్థానిక విశ్రాంత ఉద్యోగి మండలపు వెంకటసుబ్బారావు అందించారు. పలువురు తెదేపా నాయకులు ఉన్నారు.

రైల్వే సిబ్బంది నిజాయతీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ రామలింగేశ్వరపేటకు చెందిన ఉపాధ్యాయుడు ఎ.వి.సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 25న రాత్రి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కే క్రమంలో ఆయన జేబులోని పర్సు ప్లాట్‌ఫాంపై పడిపోయింది. ఆయన ఆ విషయాన్ని గుర్తించ లేదు. రైలు వెళ్లిపోయింది. ఆ పర్సును హౌస్ కీపింగ్ అసిస్టెంట్ లలిత గుర్తించి స్టేషన్ మేనేజర్‌కు తెలిపారు. ఆయన పర్సును రైల్వే పోలీసులకు అప్పగించారు. పోలీసులు అందులో రూ.20,080 నగదు, డెబిట్, క్రెడిట్ కార్డులు, ఇతర విలువైన కార్డులు గుర్తించారు. అందులో కేవలం డోర్ నంబరు మాత్రమే రాసి ఉన్న పేపర్ ఒకటి ఉంది. దాని ఆధారంగా రైల్వే పోలీసులు యజమానిని గుర్తించి ఆయనకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. శనివారం తెనాలి రైల్వే పోలీస్ స్టేషన్లో పర్సును సుబ్రహ్మణ్యంకు అందించారని రైల్వే ఎస్సై వెంకటాద్రి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పట్టణంలోని 14వ వార్డులో విద్యుత్తు స్తంభానికి పిచ్చి మొక్కలు అల్లుకుపోవడంతో దీపం కూడా వెలగడం లేదు. ఆ మార్గంలో రాత్రి సమయంలో రాకపోకలు నిర్వహించడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది. **-కె.నాగేశ్వరరావు**

✔ పిచ్చి మొక్కలను తొలగిస్తాం. -అపర్ణ, సహాయ ఇంజినీర్

? విద్యానగర్ మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తుంది. **-సీహెచ్. భాను ప్రకాష్**

✔ కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగింపు చేస్తాం. **-శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి**

-న్యూస్‌టుడే, పొన్నూరు

చెత్త తొలగింపు

స్పందనకు వందనం

మేమున్నాం... మీకు తోడుగా శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి ప్రజారోగ్యశాఖాధికారులు స్పందించారు. భావనగర్‌కాలనీలో పేరుకుపోయిన చెత్త తొలగించారు. **-న్యూస్‌టుడే, పొన్నూరు**

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

డయల్ యువర్ ఆర్టీసీ డీఎంకు విశేష స్పందన

ఈనాడు మీతోడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ.రాజశేఖర్ తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తెనాలి, పొన్నూరు, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల నుంచి ప్రయాణికులు ఫోన్ ద్వారా సమస్యలు, సూచనలు తెలియచేశారు. అసిస్టెంట్ మేనేజర్ ఐ.జె.ప్రసాద్, అసిస్టెంట్ ఇంజినీర్ ఎన్.ఏ.నాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ ఎమ్.కల్యాణి వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రయాణికుల ప్రశ్నలకు డీఎం ఈ కింది విధంగా సమాధానాలు ఇచ్చారు.



ప్రయాణికుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న డిపో మేనేజర్ రాజశేఖర్, వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

అదనపు బస్సులు అవసరం

? తెనాలి నుంచి గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు ఉదయం, రాత్రి సమయంలో రద్దీ అధికంగా ఉంటుంది. అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి.
–సుధాకర్, హకీంజాని, తెనాలి, నరేంద్ర, కొల్లిపర

✔ **అదనపు బస్సులు ఏర్పాటు చేస్తాం.**

? తెనాలి-గుంటూరు నడుమ గతంలో నాన్‌స్టాప్ బస్సులు నడిచేవి. కొంత కాలం కిందట వాటిని ఆకస్మికంగా నిలిపివేశారు. కనీసం ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో అయినా తిరిగి ఏర్పాటు చేయండి.
– చంద్రశేఖర్, నారాయణమూర్తి, తెనాలి

✔ **త్వరలో కొత్త బస్సులు రానున్నాయి. వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తాం.**

గుంటూరు మీదుగా హైదరాబాద్‌కు ఒక్కటీ లేదు

? తెనాలి నుంచి గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడెం మీదుగా ఒక్క ఆర్టీసీ బస్సు కూడా లేదు. హైదరాబాద్ బస్సులన్నీ విజయవాడ మీద నుంచే తిప్పుతున్నారు. ఈ మార్గంలో కూడా బస్సు ఉంటే నడుమ ఉన్న అనేక ఊర్లకు వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుంది.
– నాగేశ్వరరావు, తెనాలి

✔ ఉన్నతాధికారులకు తెలియజేసి బస్సు ఏర్పాటు చేయిస్తాం

? తెనాలి పట్టణ చినరావూరు ప్రాంతం నుంచి మంగళగిరి, విజయవాడ సర్వీసు బాగుండేది. చినరావూరు నుంచి గుంటూరు, పొన్నూరుకు కూడా బస్సులు ఏర్పాటు చేస్తే పట్టణంలోని అనేక కాలనీల వారికి చాలా సౌకర్యంగా ఉంటుంది. –ప్రసాదరావు, నళిని, గుర్నాథం
–తెనాలి సత్యనారాయణ, పొన్నూరు.

✔ **పరిశీలించి ఏర్పాటుకు ప్రయత్నిస్తాం.**

? తెనాలి-హనుమాన్‌పాలెం, తెనాలి-ఆలపాడు బస్సులు ఊర్ల లోపలి నుంచి గత కొద్ది రోజులుగా వెళ్లటం లేదు. నేరుగా ప్రధాన దారుల మీద నుంచి వెళ్లిపోతున్నాయి.
–శిరీష, హనుమాన్‌పాలెం, దీపక్, మోపర్రు

✔ **సత్వరం ఈ రెండు బస్సులు ఆయా మార్గాల్లో గతంలో మాదిరిగానే ఊర్ల లోపలి నుంచి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటాం.**

? తెనాలి నాలుగు వరుసల రోడ్డులో సాయిబాబా గుడి వద్ద రోడ్డు మీద బస్సులు నిలుపుతున్నారు. దీని వల్ల తరుచూ ట్రాఫిక్ నిలిచిపోతుంది. –ప్రేమ్‌కుమార్, తెనాలి

✔ **ఆ విధంగా నిలుపవద్దని సిబ్బందికి సత్వరం ఆదేశాలు ఇస్తాం. తగిన చర్యలు తీసుకుంటాం.**

సీనియర్ సిటిజెన్లకు సీట్లు ఇవ్వటం లేదు

? బస్సుల్లో సీనియర్ సిటిజన్లకు కేటాయించిన సీట్లు వారికి ఇవ్వటం లేదు. ఆ వయసు వారు లేనప్పుడు కూర్చున్నా. వచ్చిన తర్వాత కనీసం మర్యాదగా సీట్లు ఇవ్వటం లేదు. సిబ్బంది పట్టించుకోవటం లేదు.
–శివరామకృష్ణయ్య, తెనాలి

✔ **కండెక్టర్లు, ఇతర సిబ్బందికి ఈ విషయంగా స్పష్టమైన ఆదేశాలు ఇస్తాం. కచ్చితంగా వారికి కేటాయించిన సీట్లు వారికి ఇచ్చేలా చూస్తాం.**

? ఆర్టీసీ బస్సుల్లోని టేపు రికార్డుల్లో వేసే పాటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని సార్లు ద్వందార్థపు పాటలు, క్లబ్ సాంగ్స్ వంటివి ప్లే చేస్తున్నారు. దీని వల్ల విద్యార్థినులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారు. –స్వాతి, రాఘవేంద్రరావు, తెనాలి

✔ **ఆర్టీసీ అద్దె బస్సుల వారితో సత్వరం ఈ విషయంగా మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం.**

? గతంలో ఉన్న విజయవాడ నాన్‌స్టాప్ టిక్కెట్ల కౌంటర్‌ను తీసి వేశారు. తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. – శివరామకృష్ణయ్య, లక్ష్మి, తెనాలి

✔ **ఇప్పుడు టికెట్లను బస్సులోనే ఇస్తున్నాం. మీ సూచనపై పరిశీలన చేస్తాం.**

? తెనాలి నుంచి తిరుపతి, బాపట్ల, మచిలీపట్నం, కొత్తూరులంక, గుంటూరు విజ్ఞాన్ కళాశాలకు, ఆలూరుకు, ఇంటూరు మీదుగా పొన్నూరుకు బస్సులు ఏర్పాటు చేయాలి.
–సత్యనారాయణ, గౌసియా, హరి, కృపాచారి–తెనాలి, జి.ఎస్.రావు, అనిల్‌కుమార్, శ్రీనివాస్–కనిగిరి లంక. గౌతమ్‌బాబు, బాపట్ల, సుబ్రహ్మణ్యం, ఖాజీపాలెం. రమణమూర్తి, ఖాజామొహిద్దీన్, పొన్నూరు

✔ **ప్రయాణికుల సూచనలు, అవసరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. త్వరలో తెనాలి డిపోకు కొత్త బస్సులు రానున్నాయి. వాటిల్లో కొన్నింటిని ఈ మార్గాల్లో ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తాం.**

భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషి



భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శనివారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, టీఎన్ఎస్ఎఫ్ నేతలు ఏఎన్‌యూలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకులు హేమంత్‌కుమార్, శిరీష్, యశ్వంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు సవిత, రూపాస్, ఉపేంద్ర, ఏఐఎస్ఎఫ్ నాయకులు అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సర్దార్ భగత్‌సింగ్ ఆశయాల సాధన కోసం పని చేయడమే ఆయనకు ఘనమైన నివాళి అని ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. వీరు శనివారం శివాజీచౌక్‌లోని భగత్ సింగ్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతిలో పాల్గొన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, సీపీఐ పట్టణ నాయకుడు ఎం.కిరణ్‌బాబు పాల్గొన్నారు.

పోలీసులకు అభినందన

తెనాలి టౌన్, కొల్లిపర, న్యూస్‌టుడే: ఉత్తమ పని తీరు కనబరిచిన పోలీసులకు గుంటూరు ఎస్పీ కార్యాలయంలో శనివారం ఎస్పీ సతీష్‌కుమార్ అభినందనలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారిని సహచర ఉద్యోగులు, స్థానిక నేతలు కొనియాడారు.



ఎస్పీ సతీష్‌కుమార్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న వన్‌టౌన్ కోర్టు కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కొల్లిపర ఎస్సై పి.కోటేశ్వరరావు, కొల్లిపర కానిస్టేబుల్ ఎస్.నాగబాబు

అక్టోబరు 2న గురు పీఠ పురస్కారాల ప్రదానం

తెనాలి టౌన్: హిందీ ప్రేమీ మండలి మహా విద్యాలయం, తెనాలి ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా అక్టోబరు 2న గురు పీఠ పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహక ప్రతినిధులు శనివారం తెలిపారు.

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

చేబ్రోలు, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో శనివారం యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభను నిర్వహించారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ సమన్వయకర్త హనుమంతురావు మాట్లాడుతూ అక్టోబరు 4,5,6 తేదీల్లో గుంటూరులో జరిగే యూటీఎఫ్ క్రీడోత్సవాలలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం చేబ్రోలు శాఖ నూతన అధ్యక్షుడిగా కె.విజయరాజు, ప్రధాన కార్యదర్శిగా పార్థసారథి, కోశాధికారిగా శ్రీనివాసరావు, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వచ్చే ఏడాది మార్చిలోపు ఇళ్లు పూర్తి కావాలి

తెనాలి (కొత్తపేట): ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వచ్చే ఏడాది మార్చి లోగా నిర్మాణ పూర్తి చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తెనాలి గృహ నిర్మాణ సంస్థ, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం పెదరావూరు, బుర్రిపాలెం లేఔట్లలో నిర్వహించిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రత్యేక అధికారిణి గాయిత్రీదేవి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పాల్గొన్నారు.

3 నుంచి శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఈవో గోగినేని లీలాకుమార్, అర్చకులు

పెదకాకాని, న్యూస్‌టుడే: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన పెదకాకాని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అక్టోబర్ 3వ తేదీ నుంచి 12 వరకు నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల గోడపత్రిక, పుస్తకాన్ని అర్చకులతో కలిసి ఆలయ ఈవో గోగినేని లీలా కుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి రోజు సుప్రభాత సేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు, పంచ హారతులు నిర్వహించనున్నట్లు, బాలా త్రిపురసుందరి దేవి అలంకరణలో భ్రమరాంబ భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. రోజుకు 500 మందికి ఉచిత అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు పవిత్రోత్సవాలు ప్రారంభం.. ఆలయంలో ఆదివారం ఉదయం నుంచి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో గోగినేని లీలా కుమార్ తెలిపారు. మూడు రోజుల పాటు వివిధ పూజా కార్యక్రమాలు జరగనున్న తరుణంలో రాహుకేతు, వివిధ సేవా పూజలు నిలుపుదల చేసినట్లు చెప్పారు. చివరి రోజు కలశాభిషేకం ఉంటుందని ఆయన చెప్పారు.

స్వచ్ఛతా హీ సేవపై అవగాహన

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: స్వచ్ఛత హీ సేవలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఛైర్‌పర్సన్‌తాడిబోయిన రాధిక, కమిషనర్ శేషన్న పిలుపునిచ్చారు. వీరు శనివారం 31,32,36 వార్డుల్లోని ప్రజలకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆరోగ్యాధికారిణి హెలెన్ నిర్మల, సహాయ కమిషనర్ లక్ష్మీపతిరావు, ఏసీపీ సుధాకర్, ఎంఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కొలకలూరులో డోనేట్ ఫర్ పూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జొన్నలగడ్డ స్వర్ణముఖి స్మారకంగా ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ వైద్య బృంద సౌజన్యంతో నిర్వహించిన శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. సర్పంచి చొప్పర ప్రీతి, తహసీల్దార్ గోపాలకృష్ణ, డాక్టర్ అన్వేష్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ తేజస్వి, డాక్టర్ పవన్ వైద్య సేవలు అందించగా, అనుపమ్, రాకేష్, దేవరాజు తదితరులు పర్యవేక్షించారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

పొన్నూరు: గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పురపాలక సంఘ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు పేర్కొన్నారు. నిడుబ్రోలులో శనివారం జరిగిన మన ఇల్లు-మన గౌరవం సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి గృహ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు.

పలువురు ఇంజినీర్లు బదిలీ

తెనాలి(కొత్తపేట): మున్సిపాల్టీలోని డీఈఈ కె.నాగభూషణం, ఏఈలు బి.చైతన్య, పి.ఎల్.పి దీప్యా గుంటూరు కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. పొన్నూరు మున్సిపాల్టీ నుంచి సీనియర్ అసిస్టెంట్ విజయశాంతి తెనాలికి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ వివరాలు శనివారం మున్సిపల్ అధికారులు తెలిపారు.

భక్తులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు

పొన్నూరు, న్యూస్‌టుడే: సహస్ర లింగేశ్వరస్వామి దేవాలయానికి వచ్చే భక్తుల రాకపోకలకు అడ్డుగా కూర్చుని ధర్నా చేసిన వైకాపా నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం రాత్రి పొన్నూరు అర్బన్ సీఐ రవికిరణ్‌కు తెదేపా నేతలు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎస్సీ సెల్ పట్టణ తెదేపా అధ్యక్షుడు తోటకూర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకుల పూజలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వరస్వామి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై కాకుండా, తిరుపతి లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిందంటూ వదంతులు, ఆరోపణలు చేసిన వారికే పరిమితం చేయాలని శ్రీవారిని కోరుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. అన్నాబత్తుని శివకుమార్ వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం వైకుంఠపురంలోని శ్రీ వారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు, న్యూస్‌టుడే: స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం వైకాపా నాయకుడు అంబటి మురళీకృష్ణ తదితర నేతలు ప్రత్యేక పూజలు చేశారు.

తక్కెళ్లపాడులో చోరీ

పెదకాకాని, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారి షేక్.చిన బాజి భార్య, కుమార్తె శుక్రవారం రాత్రి ఇంటి రెండో అంతస్తులో నిద్రించారు. ఈయన కింది అంతస్తులో పడుకున్నారు. రోజూలాగే కూరగాయాలు తెచ్చుకునేందుకు శనివారం వారం తెల్లవారుజామున 3 గంటలకు గుంటూరు వెళ్లారు. 5 గంటలకు ఇంటికి వచ్చారు. తలుపునకు వేసిన తాళం పగులకొట్టి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరచి ఉంది. అందులోని రూ.20 వేలు నగదు, అరకేజీ వెండి, రూ.15 విలువైన చీరలు, 10 డ్రస్సులు చోరికి గురైనట్లు గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలికి వెళ్లిన పోలీసులు ఆధారాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నారాయణస్వామి తెలిపారు.

గుర్రం జాషువా చిరస్మరణీయులు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మా పులే అధ్యయన కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య త్రిమూర్తిరావు మాట్లాడుతూ జాషువా రచనలను విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు. మహాత్మా గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ సోమశేఖర్, అంబేడ్కర్ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య అశోక్‌కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ అన్ని విశ్వవిద్యాలయాల్లో జాషువా కళాపీఠాలు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.

* ఏఎన్‌యూలోని తెలుగు విభాగంలో గుర్రం జాషువా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి మాధవి మాట్లాడుతూ తెలుగు సాహిత్య రంగంలో జాషువా చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించాలని అభిప్రాయపడ్డారు. యూజీ పరీక్షల విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎన్‌వీ కృష్ణారావు, అధ్యాపకులు పవన్‌కుమార్, యశ్వంత్‌కుమార్, బలరాం, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: గుర్రం జాషువా చిరస్మరణీయులని జాషువా విజ్ఞాన సమితి, తెనాలి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. జాషువా జయంతి సందర్భంగా శనివారం ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, కుర్రా శ్రీను, పినపాటి రవికుమార్, ఇందుపల్లి రాజారావు, లంక ప్రసాదరావు కొండముది రమేష్, కొమ్ము లక్ష్మణరావు, బొల్లిముంత కృష్ణ పాల్గొన్నారు.

* స్థానిక పింఛన్‌దారుల అసోసియేషన్ హాలులో నిర్వహించిన జాషువా జయంతి సభలో వక్త మురళీకి జాషువా పురస్కారం అందజేసి సత్కరించారు.



ఎ.ఎన్.యు్లు గుర్రం జాషువా చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



తెనాలి: జాషువావిగ్రహం వద్ద జాషువా విజ్ఞాన సమితి ప్రతినిధులు రవికుమార్, రాజారావు



తెనాలి: నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు శంకరరావు, వెంకటేశ్వరరావు



తెనాలి: మురళీకి జాషువా పురస్కారం అందజేసి సత్కరిస్తున్న సీనియర్ ఏపీపీ సుద్దపల్లి సుకుమార్ తదితరులు

చదువుతో పాటు ఆటపాటలూ ముఖ్యమే

తెనాలి టౌన్: విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటలు, సాహిత్యం, కళలు ఇలా విభిన్న రంగాల్లో రాణించాలని, ఒత్తిడి నివారణకు, వ్యక్తిత్వ వికాశానికి ఇవన్నీ దోహదం చేస్తాయని ప్రియదర్శిని విద్యా సంస్థల ఛైర్మన్ చందు రామారావు పేర్కొన్నారు. పట్టణ బుర్రిపాలెం రోడ్డులోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన యంగ్‌తరంగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కళాశాల అధ్యక్షుడు బొల్లిముంత అమరేశ్వరరావు, ప్రిన్సిపల్ చింతల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ బొల్లిముంత శివరామకృష్ణ పర్యవేక్షించారు.

అధ్యాపకులకు కాస్ పదోన్నతులు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న 12 మంది అసోసియేటెడ్ ప్రొఫెసర్లకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(కాస్) ద్వారా ఆచార్యులుగా పదోన్నతులు పొందారు.

స్వర్ణాంధ్ర 2047పై మండల స్థాయి పోటీలు

చేబ్రోలు, న్యూస్‌టుడే: నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర 2047 అనే అంశంపై నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని ఎంఈవో ప్రసాద్ తెలిపారు. వ్యాసరచనలో నజ్మా (నారాకోడూరు), వి.మాధురి కేసీ ఉన్నత పాఠశాల (కొత్తరెడ్డిపాలెం), వక్తృత్వ పోటీల్లో నారాకోడూరుకు చెందిన దాసరి ధరణి, వేజండ్లకు చెందిన అఫ్రీన్, చర్చ పోటీల్లో నారాకోడూరుకు చెందిన లహరి, ధరణి, చేబ్రోలుకు చెందిన హర్షియా, రాకేష్ ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. విజేతలకు ఈనెల 30వ తేదీన గుంటూరులో జరిగే జిల్లా స్థాయిలో స్వర్ణాంధ్ర 2047 పోటీలలో పాల్గొంటారన్నారు.

ఫజీ గ్రాఫ్‌లను టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో ఉపయోగించుకోవచ్చు



అధ్యాపకులతో విద్యాసాగర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మధు మంగల్ పాల్

పొన్నూరు, న్యూస్‌టుడే: ఫజీ గ్రాఫ్‌లను టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో ఉపయోగించుకోవచ్చునని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని విద్యాసాగర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మధు మంగల్ పాల్ పేర్కొన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నాన్-లీనియర్ అనాలిసిస్ అండ్ సైంటిఫిక్ కంప్యూటింగ్ అనే అంశంపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నెట్‌వర్క్‌లో తప్పులు, మార్పులు వచ్చినప్పుడు కూడా సర్వీసులను ప్రభావితం చేయకుండా ఉంచడంలో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఉపకులపతి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ ఎం.ఎస్.రఘునాథన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అఖండ గోవిందనామంతో లడ్డూ కల్తీ దోష నివారణ

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టు కృష్ణా, గుంటూరు జిల్లాల అధ్యక్షుడు గోవాడ శ్రీనివాస్ నేతృత్వంలో సాలిగ్రామ మఠం, విద్యా పీఠం సంయుక్తంగా శనివారం తెనాలి నూకల రామ కోటేశ్వరరావు కల్యాణ మండపంలో అఖండ గోవింద నామ జప యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి మాట్లాడుతూ తిరుమల కల్తీ అయిన శ్రీవారి లడ్డూ ప్రసాదం దోష నివారణతోపాటు, పునరావృతం కాకూడదని ప్రాయశ్చిత్తం కోసం ఈ అఖండ గోవింద నామ జప మహా యజ్ఞం నిర్వహించినట్లు వివరించారు. శ్రీ సాలిగ్రామ మఠం ట్రస్టు నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా నంబూరు వెంకట కృష్ణమూర్తి, రావూరి సుబ్బారావు, సలహా మండలి ఛైర్మన్‌గా కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, సాంస్కృతిక విభాగం ఛైర్మన్‌గా గద్దిపాటి శ్రీనివాసరావు నూతన కమిటీగా వ్యవహరిస్తారని బాలస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా భజనలు, సంకీర్తనలు, కోలాటం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు ముద్దాభక్తుని రమణయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మఠం ట్రస్టు సలహా మండలి ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం




హోమం చేస్తున్న జనసేన పార్టీ నేతలు

పాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ప్రత్యేక పూజలు

పొన్నూరు, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా పొన్నూరులో వీరాంజనేయస్వామి దేవాలయంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, నాయకులు పార్వతీనాయుడు తదితరులు దేవాలయ ప్రాంగణంలో హోమం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చేబ్రోలు: పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా శనివారం కూటమి నాయకులు స్థానిక రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు పార్వతీ నాయుడు పాల్గొన్నారు.



గుంటూరు తూర్పు


నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఫీజులు తగ్గించాలని ఆందోళన

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలోని పలు కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను తగ్గించాలని ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు యశ్వంత్, సమీర్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని పలు కళాశాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సమస్య పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

జమిలి ఎన్నికలకు కమ్యూనిస్టులు వ్యతిరేకం

గుంటూరు నేరవార్తలు: జమిలి ఎన్నికలకు కమ్యూనిస్టులు వ్యతిరేకమని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. శనివారం కొత్తపేటలోని కార్యాలయంలో నగర కమిటీ సమావేశం నిర్వహించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. లడ్డూ వివాదంపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలే తప్ప మత రాజకీయాలు మంచివి కావని చెప్పారు. నగర కార్యదర్శి మాల్యాద్రి పాల్గొన్నారు.

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

పండ్ల మార్కెట్ సెంటర్‌లో రోడ్లపై పేరుకు పోయిన వ్యర్థాల్ని శనివారం అధికారులు తొలగించారు. వ్యర్థాలు పేరుకుపోతున్నాయని స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల్ని 'మేమున్నాం..మీకుతోడు'గా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఉదయం శానిటరీ ఇన్‌స్పెక్టర్ మనోహర్ అక్కడికి చేరుకొని వ్యర్థాల తొలగింపునకు చర్యలు చేపట్టారు.

✤ గణేష్ మహల్ థియేటర్ సెంటర్‌లో ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభానికి అధికారులు మరమ్మతులు చేశారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల్ని 'మేమున్నాం..మీకుతోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వారు స్పందించి స్తంభానికి మరమ్మతులు చేయించారు. – న్యూస్‌టుడే, పట్నంబజారు

ప్రమాదం అంచున సబ్‌వే...

పట్నంబజారు, న్యూస్‌టుడే

✤ ఆందోళనలో ప్రయాణికులు



ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన సబ్‌వే ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షానికి సబ్‌వేలోకి వర్షపునీరు చేరింది. వ్యర్థపు నీరు సబ్‌వేలోకి చేరకుండా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికే సబ్‌వేలో నిల్వ ఉన్న వ్యర్థపు నీరు కారణంగా పునాదుల్లోని ఇనుప రాడ్లు తుప్పు పడుతున్నాయని పలువురు ఆర్టీసీ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సబ్‌వేలోని నీటిని బయటకు పంపే ఏర్పాటు చేసి, ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డీసీ కార్యాలయ పర్యవేక్షకులుగా భాగ్యలక్ష్మి



నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ గుంటూరు జోన్ ఉపకమిషనర్ కార్యాలయ పర్యవేక్షకులుగా ఎం. భాగ్యలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో ఆ శాఖ ఆలయాల ఆభరణాల తనిఖీ అధికారి కార్యాలయం, ఉపకమిషనర్, సహాయ కమిషనర్ కార్యాలయాలు, ఒంగోలు సహాయ కమిషనర్ కార్యాలయం, పల్నాడు జిల్లా దేవాదాయ శాఖ అధికారిగా, గుంటూరు ఏసీ కార్యాలయ పర్యవేక్షకులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ ఇన్‌స్పెక్టర్లు, ఈవోలు, మేనేజర్లు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పన్ను చెల్లించేందుకు రెండు రోజులే గడువు

నగరపాలకసంస్థ: ప్రస్తుత అర్ధ సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లించడానికి మరో రెండు రోజులే గడువు ఉందని, పన్ను చెల్లింపుదారుల సౌలభ్యం కోసం జీఎంసీ ప్రధాన కార్యాలయం, బృందావన్ గార్డెన్స్ సర్కిల్ కార్యాలయాల్లో నగదు కౌంటర్లు ఆదివారం ఉదయం 10 నుంచి రాత్రి 8 వరకు పనిచేస్తాయని కమిషనర్ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు.

తెదేపా కార్యకర్త మృతికి సంతాపం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ కార్యకర్త ఉప్పుకుంట్ల నారాయణ (81) కాలుకు ఇన్ఫెక్షన్ అయి మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నసీర్ శనివారం నెహ్రూనగర్‌లోని వృద్ధుడి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

జాషువా సాహిత్య కళా కేంద్రం నిర్మించండి


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జోత్స్నకుమారి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధాని ప్రాంతంలో జాషువా పేరుతో సాహిత్య కళా కేంద్రాన్ని నిర్మించాలని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు కోరారు. శనివారం జాషువా జయంతి సందర్భంగా నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన పల్నాడు జిల్లాకు జాషువా పేరు పెట్టాలని, గుంటూరులోని జాషువా సమాధిని స్మృతివనంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, చిష్టి, అప్పారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. జాషువా చిత్రపటానికి అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ వి.భవాని, పాల్గొన్నారు

నెహ్రూనగర్: రజక జన సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం కాకుమానువారితోటలోని కార్యాలయంలో జాషువా జయంతి సభ నిర్వహించారు. రజక జనసేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న వస్త్ర ప్రదర్శన


కొనుగోలుదారుల సందడి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రింగ్‌రోడ్డులోని శుభం కన్వెన్షన్ సెంటర్‌లో వసుధ ఫ్యాషన్ లైఫ్‌స్టైల్ ప్రదర్శన ఆకట్టుకుంటోంది. నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్, సీతాకాంత్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి డిజైనర్స్ రూపొందించిన వస్త్రాలను ప్రదర్శనలో ఉంచామన్నారు. ముంబయి, దిల్లీ, అహ్మదాబాద్, జైపూర్, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ నగరాల నుంచి ప్రముఖ డిజైనర్లు తీసుకువచ్చిన వస్త్రాలు అందుబాటులో ఉంచామన్నారు. ఆదివారం రాత్రి 9.00 గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు.

నిబంధనల మేరకు భవన నిర్మాణాలు


కొలతలు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు ప్రణాళిక నిబంధనలకు అనుగుణంగా ఉండాలని కమిషనర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆక్యుపెన్సీ ధ్రువపత్రాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో భాగంగా ఐపీడీకాలనీ, బుడంపాడు, బాలాజీనగర్ ప్రాంతాల్లో భవనాలు పరిశీలించారు. సెట్‌బ్యాక్‌లు, రోడ్డు కొలతలు పరిశీలించి అనుమతులకు సంబంధించి అధికారులకు ఆదేశాలిచ్చారు. పర్యటనలో సీపీ డి.రాంబాబు, డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ అజయ్‌కుమార్, టీపీఎస్‌లు సువర్ణకుమార్, రసూల్, ఎంహెచ్‌వో రామారావు, డీఈఈ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల మార్పునకు ప్రతిపాదనలు

నగరపాలకసంస్థ: నగరంలో తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో మౌలిక వసతుల్లేని, పాత భవనాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను మార్చేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి రాజకీయ పార్టీలకు అందించినట్లు కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం కమిషనర్ ఛాంబర్‌లో ఓటరు జాబితా పునరుద్ధరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ .. తూర్పులో 6, పశ్చిమంలో 9 పోలింగ్ కేంద్రాలను మార్పునున్నట్లు తెలిపారు. ఒకే పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న వాటిని పక్కనే ఉన్న గదులకు నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. దీంతో తూర్పులో 250 నుంచి 256, పశ్చిమంలో 282 నుంచి 291 కేంద్రాలు పెరిగాయని చెప్పారు. అదనపు కమిషనర్, పశ్చిమ ఈఆర్‌వో సీహెచ్.ఓబులేసు, ఏఈఆర్‌వోలు సీహెచ్ శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, రాంబాబు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మ, డీటీలు నాగమల్లేశ్వరరావు, భాస్కర్, నాయుడు ఓంకార్(తెదేపా), పద్మనాభరావు(భాజపా), డి.జాన్‌బాబు(వైకాపా), సీహెచ్.వాసు(బీఎస్పీ), షేక్ ఖాసిం(సీపీఎం), టి.సేవాకుమార్(ఆమ్‌ఆద్మీ పార్టీ) పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటం చేస్తాం


నినాదాలు చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: విప్లవతార భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్య వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలు కొనసాగిస్తామని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు షేక్ వలి, బందెల నాసర్‌జీ అన్నారు. శనివారం భగత్‌సింగ్ జయంతి సందర్భంగా కొత్తపేటలో మల్లయ్య లింగం భవన్ నుంచి భగత్‌సింగ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మహంకాళి సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్, అరుణ్‌కుమార్, డేవిడ్, గౌతమ్, ఖాసింవలి, జానీ, కిరణ్, సాంబ, సతీష్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: విద్యార్థులు భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి భావన్నారాయణ అన్నారు. శనివారం బ్రాడీపేటలోని కార్యాలయంలో భగత్‌సింగ్ జయంతి సభ నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ సభకు అధ్యక్షత వహించారు.

30న ధర్నా జయప్రదం చేయండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఔట్‌సోర్సింగ్, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 30న నిర్వహిస్తున్న నిరసన ర్యాలీ, ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ కోరారు. ఈ మేరకు శనివారం బ్రాడీపేటలోని కార్యాలయంలో ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. నాయకులు లక్ష్మీనారాయణ, సాంబశివరావు, శ్రీనివాసరావు, ముత్యాలరావు, లక్ష్మణరావు, నారాయణ పాల్గొన్నారు.

గొలుసు చోరీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండులో బస్సు ఎక్కుతున్న మహిళ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు బంగారపు గొలుసు చోరీ చేశారు. పాతగుంటూరు పోలీసుల కథనం ప్రకారం.. ఇమ్మడబత్తిన ధనలక్ష్మి శుక్రవారం సాయంత్రం చిలకలూరిపేట వెళ్లేందుకు బస్టాండుకు వెళ్లారు. బస్టాండులో బస్సు ఎక్కుతున్నప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలోని మూడు సవర్ల బంగారపు గొలుసు చోరీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం


పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నసీర్

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. శనివారం హజరత్ జున్ను షాహిద్‌నగర్‌లో రూ.43 లక్షల వ్యయంతో డ్రెయిన్ల నిర్మాణం, కొబ్బరికాయల సుబ్బయ్యకాలనీలో రూ.43.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రెయిన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, రాతంశెట్టి జగన్, ఈర్ల గురవయ్య, గోగినేని హరి, సూరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి కృతజ్ఞతలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పౌర సరఫరాల కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ హమాలీ (ముఠా) వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు తెలిపారు. శనివారం గుంటూరులోని కార్యాలయంలో యూనియన్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ క్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్‌ను శనివారం యూనియన్ నాయకులు కలిసినట్లు తెలిపారు. సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని, జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారని అంజిబాబు పేర్కొన్నారు. నాయకులు మరియదాసు, దానం, వినుకొండ, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు రేబిస్ టీకా తప్పనిసరి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జేడీ నరసింహారావు తదితరులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పెంపుడు జంతువులకు తప్పనిసరిగా రేబిస్ టీకా వేయించాలని పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు (జేడీ) వైద్యులు నరసింహారావు అన్నారు. శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా కొత్తపేటలోని పశువైద్యశాలలో పెంపుడు జంతువులకు ఉచితంగా టీకా వేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రేబిస్ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. డీడీ వైద్యులు రత్నజ్యోతి, ఏడీలు వైద్యులు శ్రీలక్ష్మి, నాగేశ్వరరావు, చక్రవర్తి, వీఏఎస్‌లు వైద్యులు ప్రతాప్‌కుమార్, లావణ్య, గురువారెడ్డి పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

పెనుబల్లి, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామ సమీపంలో శనివారం బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరు యువకులను అబ్కారీ అధికారులు పట్టుకున్నారు. వారి నుంచి అయిదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ యువకులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్లకు చెందిన ఆనంద్, గుంటూరుకు చెందిన ఏసుగా గుర్తించి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.ప్రవీణ్‌రెడ్డి, ఎస్సై ఆర్.కిషన్, హెడ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం


మహిళతో మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

పట్నంబజారు, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ అబ్దుల్ అజీజ్ అన్నారు. నల్లచెరువు 23 లైనులో శనివారం రాత్రి వారధి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో లాలాపేట పోలీసులు పాల్గొన్నారు.

గుంటూరు పశ్చిమ

విద్యార్థుల పురోగతికి దోహదపడండి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సీబీఎస్‌ఈ సహోదయ పాఠశాలలు పరస్పరం సహకరించుకుంటూ విద్యార్థుల పురోగతికి దోహదపడాలని ప్రాంతీయ అధికారి సువేందు శేఖర్‌దాస్ సూచించారు. పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో శనివారం సీబీఎస్‌ఈ పాఠశాలల ప్రిన్సిపల్స్ సమావేశం జరిగింది. సమావేశంలో శేఖర్‌దాస్ మాట్లాడుతూ సీబీఎస్‌ఈ పాఠశాలలన్నీ సహోదయ గ్రూప్‌గా ఏర్పడడం ఇదే ప్రథమం అన్నారు. కార్యక్రమంలో సహోదయ స్కూల్ కాంప్లెక్స్ అధ్యక్షురాలు సుధామాధవి, కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సీబీఎస్‌ఈ టోర్నీ



విజేతలతో అతిథులు, నిర్వాహకులు

నవభారత్‌నగర్, న్యూస్‌టుడే: గుంటూరులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాల ఆధ్వర్యంలో జరుగుతున్న సీబీఎస్‌ఈ క్లస్టర్ గేమ్స్‌లో భాగంగా బాలుర షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం ముగిశాయి. అండర్-14, 17, 19 విభాగాల్లో పోటీల అనంతరం స్పోర్ట్స్ అధికారి నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేఎల్‌పీ పాఠశాల ప్రిన్సిపల్ జి.రత్తయ్య, వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ యోగా పోటీలకు విద్యార్థి ఎంపిక

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తమిళనాడులోని చెంగల్పట్టులో జరిగిన సీబీఎస్‌ఈ సౌత్‌జోన్ యోగా పోటీల్లో అండర్-19 విభాగంలో చౌడవరం ఉషోదయ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థి వినయ్ సాయిరామ్ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా అతనిని శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నన్నపనేని మంగాదేవి అభినందించారు.

ఈ రహదారులు ఎప్పటికి బాగుపడేనో..!

పట్టాభిపురం, న్యూస్‌టుడే

గత పాలకుల అంతులేని అలసత్వానికి అధికారుల నిర్లక్ష్యం తోడై వచ్చిన నిధులు వచ్చినట్లు దారిమళ్లించడంతో పశ్చిమ నియోజకవర్గంలోని రహదారులన్నీ గుంతలు..అతుకుల మయంగా తయారయ్యాయి. అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్లు ఇటీవల వర్షాలకు మరింత అధ్వాన స్థితికి చేరుకుంటున్నాయి. రోడ్డేదో.. గుంతేదో అంతుపట్టక వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధ్వాన రహదారులను అభివృద్ధి చేయమని అయిదేళ్లుగా ప్రజలు మొత్తుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. ఫలితంగా మేము అవస్థలు పడాల్సి వస్తోందని జనం గత వైకాపా పాలకుల తీరును విమర్శిస్తున్నారు.



చంద్రమౌళీనగర్ మూడో లైను రెండో అడ్డరోడ్డు..



బి.ఆర్.గార్డెన్స్ కుందుల రోడ్డు నుంచి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లే మార్గం ఇలా..

అధికారం చేతిలో ఉందని వైకాపా నాయకులు, కార్పొరేటర్లు తాము నివాసం ఉండే ప్రాంతాలకు నిధులు వెచ్చించి రోడ్లు వేయించుకున్నారు. నిత్యం వేలాది మంది రాకపోకలు చేసే ప్రధాన రహదారులను అసలు పట్టించుకోలేదు. పైపైన మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారు. కొన్ని కనీస మరమ్మతులకూ నోచుకోలేదు. దీంతో చిన్నపాటి వర్షానికే రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. కృష్ణనగర్ కుందుల రోడ్డులో నుంచి బి.ఆర్.గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లే దారి అధ్వానంగా ఉంది. తారు రోడ్డుకు కూడా ఇది నోచుకోలేదు. ఇప్పటికీ కంకర, మట్టి రోడ్డే. అదీ గుంతల మయం. వర్షాలకు ఈ రహదారి చిన్నసైజు ఈత కొలనను తలపిస్తోంది. చంద్రమౌళీనగర్ మూడోలైనులోని రెండో అడ్డరోడ్డుదీ అదే దుస్థితి. ఈ రహదారిలో పాఠశాలలు ఉన్నాయి. వర్షాల సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వికాస్‌నగర్ మూడోలైనులోని రహదారిని యూజీడీ పైపులైను, మ్యాన్‌హోల్స్ ఏర్పాటు నిమిత్తం తవ్వి వదిలేశారు. వర్షాలకు రహదారి గుంతలమయమై అధ్వానంగా తయారైంది. ఈ రోడ్లు బాగు పడాలంటే ఇంకెన్నాళ్లు వేచి చూడాలోనని ప్రజలు వాపోతున్నారు.

'విద్వేషాలు రెచ్చగొట్టే పన్నాగం'

పట్టాభిపురం: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించేలా చేసి జగన్ పాపం మూటగట్టుకున్నారు. పాప ప్రక్షాళన పేరుతో వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలనే వంకతో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు పన్నాగం పన్నారు. డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకనే జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెర తీశారని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ విమర్శించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

నేడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చ

పట్టాభిపురం: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించేందుకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నివాసంలో ఆదివారం ముఖ్యనేతల సమావేశం జరగనుంది. ఉమ్మడి జిల్లా నేతలు హాజరుకానున్నారు.

ఆకట్టుకుంటున్న వస్త్ర ప్రదర్శన

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రింగ్‌రోడ్డులోని శుభం కన్వెన్షన్ సెంటర్‌లో వసుధ ఫ్యాషన్ లైఫ్‌స్టైల్ ప్రదర్శన ఆకట్టుకుంటోంది. నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్, సీతాకాంత్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి డిజైనర్స్ రూపొందించిన వస్త్రాలను ప్రదర్శనలో ఉంచామన్నారు. ముంబయి, దిల్లీ, అహ్మదాబాద్, జైపూర్, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ నగరాల నుంచి ప్రముఖ డిజైనర్లు తీసుకువచ్చిన వస్త్రాలు అందుబాటులో ఉంచామన్నారు. ఆదివారం రాత్రి 9.00 గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు.



ప్రదర్శనలో కొనుగోలుదారుల సందడి

ఐఎంఏ నూతన కార్యవర్గం



గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: భారత వైద్య సంఘం(ఐఎంఏ) నగర శాఖ అధ్యక్షుడిగా యార్లగడ్డ సుబ్బారాయుడు ఎన్నికయ్యారు. ఐఎంఏ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఉపాధ్యక్షులుగా అమరలింగేశ్వరరావు, కార్యదర్శిగా సాయికృష్ణ, సహాయ కార్యదర్శిగా రాధికారాణిలతోపాటు 25 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు సుబ్బారాయుడు మాట్లాడుతూ వైద్యులకు ఆధునిక చికిత్స విధానాలను తెలియజేసేందుకు నిరంతర వైద్య విద్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజాహిత కార్యక్రమాలను చేపడతామన్నారు. ఎన్నికల అధికారిగా విశ్వేశ్వరరావు వ్యవహరించినట్లు వివరించారు.

వేలం ప్రకటన

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
E.P.No. 72 / 2021 in OS No. 1234 / 2019
Between:
Mule Venkata Dhana Lakshmi ....DHR
And
Vellanki Nageswara Rao ...JDR

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు భాయమైన జె.డి.ఆర్ తాలూక ఆస్తిని వేలంవేయుటకు శ్రీ కోర్టు వారు ది.14-10-2024వ తేదికి వాయిదావేసినారు. కావున వేలం పాటలో పాల్గొన దలచినవారు వాయిదారోజున ఉ॥గం॥10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. కోర్టు వారి షరతులకు లోబడి వేలంపాట జరుగును.


Schedule: Guntur Dist., Guntur Sub.Dist., Guntur Municipal Corporation Area, in S.No.438 an extent of Sq.293.33Yds., of site and RCC building there on within following boundaries: **East:** 40ft. wide road 40ft., **South:** The site belongs to P.Urmila Devi 66ft., **West:** The site belongs to B.Indira Devi 40ft., **North:** The site belongs to L. Lingaiah, 66ft. within the above boundaries an extent of Sq.293.33Yds., and RCC Daba along with all appurtenances. The JDR is having 1/2 Share in the above said property.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
మి.హెచ్.ఆర్ విలువ రూ.9,98,887/-
అప్‌సెట్ ధర రూ.1,00,00,000/-
వేలం తేదీ రూ.14-10-2024
ఫైనల్ హియరింగ్ ది.21-10-2024.

సానికొమ్ము సుబ్బారెడ్డి,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది, గుంటూరు, సెల్: 7386784912

వరద బాధితులకు చేయూత

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: వరద బాధితుల సహాయార్థం ఏపీ దూదేకుల/నూర్ బాషా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.2,63,316 చెక్కును శనివారం మంత్రి లోకేశ్‌కు ఆయన నివాసంలో కలిసి అందించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పీర్ మహమ్మద్, గౌరవాధ్యక్షులు బాబన్, కోశాధికారి దస్తగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.




కృష్ణసూర్యకుమార్‌ను అభినందిస్తున్న సీఎం



మంత్రి లోకేశ్‌కు చెక్కు అందజేస్తున్న పీర్ మహమ్మద్ తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: విశ్రాంత ప్రయివేటు ఉద్యోగి పూసపాటి కృష్ణసూర్యకుమార్ తెలుగు కావ్య మధనం వాట్సప్ గ్రూప్‌ను ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తూ పలువురికి పద్య రచనలో శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల వరదలు వచ్చిన నేపథ్యంలో తమ బృందం ద్వారా రూ.లక్ష సేకరించి ముఖ్యమంత్రి సహాయనిధికి శనివారం అందించారు.

నవయుగ కవిచక్రవర్తికి నీరాజనాలు



గుర్రం జాషువా విగ్రహానికి నివాళులర్పించిన గళ్లా మాధవి



జాషువా స్వగృహ సందర్శన యాత్రలో రచయితల సంఘం నిర్వాహకులు, సభ్యులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా నగరంలో పలు నివాళి కార్యక్రమాలు జరిగాయి. నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పారెపల్లి మాహేష్, కొల్లూరి హనుమంతరావు, కొల్లిపర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీజేపీఎస్ కళాశాలలో.. స్థానిక టీజేపీఎస్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జాషువా జయంతి నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ భానుమురళి, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ జేవీ సుధీర్‌కుమార్, ఆర్. జయశైలజ, డాక్టర్ పి.దేవేంద్ర గుప్త, మేజర్ పి. కుమార్ రాజ తదితరులు పాల్గొన్నారు.

జాషువా స్వగృహ సందర్శన యాత్ర.. జాషువా జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు నుంచి సంఘ సభ్యులు వినుకొండలోని జాషువా స్వగృహానికి యాత్రగా బయలుదేరి వెళ్లారు. అక్కడ జాషువా నివసించిన గృహాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షురాలు సి.భవానీదేవి, ఉపాధ్యక్షుడు కేజే రమేష్, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, కార్యదర్శి ఎస్.ఎం.సుభానీ, కోశాధికారి నానా, సహాయ కార్యదర్శి ప్రత్తిపాటి సుభాషిణి, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జాషువా కళా ప్రాంగణంలో కవి సమ్మేళనం నిర్వహించారు.

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుర్రం జాషువా సమసమాజ స్ఫూర్తి ప్రదాత అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా నాయకులు మానుకొండ శివప్రసాద్, శ్రీరాంరాజీవ్‌ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పీవీ రమణకు జాషువా పురస్కారం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: జాషువా సాహిత్యానికి చేసిన సేవలకు గుర్తింపుగా కవి, గాయకుడు పీవీ రమణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక సాంస్కృతిక శాఖ కవికోకిల జాషువా పురస్కారమిచ్చి శనివారం సత్కరించింది. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం కింద సత్కరించి రూ.50 వేల నగదు బహూకరించారు.



బహిరంగ ప్రకటన

[illegible]

R.K. Global Industries (P) Ltd, Guntur [illegible]

ఇట్లు: సి. నరేంద్రబాబు, M.A. B.L. అడ్వకేట్, ఫోన్: 92464 85115

భక్తి సంకీర్తనలు

గోరంట్ల, న్యూస్‌టుడే: స్థానిక గోరంట్లలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సాయిబాబా శర్మ ఆధ్వర్యంలో జరిగిన స్వరరాగ సుధా గుంటూరు వారిచే భక్తి సంకీర్తన కార్యక్రమం ఆకట్టుకుంది. అన్నమయ్య గీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణశర్మ, తబలాపై షణ్ముఖ శర్మ సహకరించారు. అనంతరం కళాకారులను నిర్వాహకులు సత్కరించారు.

జేకేసీ ప్రిన్సిపల్ ఉద్యోగ విరమణ



నాగేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, కళాశాల యాజమాన్యం

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇంటూరి నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం జరిగింది. కళాశాల పూర్వ విద్యార్థి అయిన నాగేశ్వరరావు అధ్యాపకునిగా, విభాగాధిపతిగా, ప్రిన్సిపల్‌గా అందించిన సేవలను ప్రస్తుతించారు. డాక్టర్ నాగేశ్వరరావు-వసుంధర దంపతులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, కళాశాల పాలకమండలి అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి జాగర్లమూడి మురళీమోహన్, ఆర్వీఆర్ విద్యా కళాశాల కార్యదర్శి గద్దె మంగయ్య, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ పి.గోపిచంద్, పూర్వ విద్యార్థి సంఘం కార్యదర్శి చుక్కపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల మార్పునకు ప్రతిపాదనలు

నగరపాలకసంస్థ: నగరంలో తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో మౌలిక వసతుల్లేని, పాత భవనాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను మార్చేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి రాజకీయ పార్టీలకు అందించినట్లు కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం కమిషనర్ ఛాంబర్‌లో ఓటరు జాబితా పునరుద్ధరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ .. తూర్పులో 6, పశ్చిమంలో 9 పోలింగ్ కేంద్రాలను మార్చనున్నట్లు తెలిపారు. దీంతో తూర్పులో 250 నుంచి 256, పశ్చిమంలో 282 నుంచి 291 కేంద్రాలు పెరిగాయని చెప్పారు.

సీతారామస్వామి దేవాలయంలో పూజలు

గోరంట్ల, న్యూస్‌టుడే: శ్రీవారి లడ్డూ విషయంలో అబద్ధ ప్రచారం చేస్తున్న సీఎం చంద్రబాబుకు బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైకాపా నాయకులు శనివారం కొరిటెపాడులోని సీతారామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, నాయకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జిల్లా సంగీత కళాకారుల సంఘ వార్షికోత్సవం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక అమరావతి రోడ్డు అన్నదాన సమాజం ఆడిటోరియంలో శనివారం రాత్రి జిల్లా సంగీత కళాకారుల సంఘం 13 వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎం.ఎస్.బాబు బృందం (నరసరావుపేట) తొలిగా తెలుగు సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల పాడిన పలు చలన చిత్ర గీతాలను గాయనీ గాయకులు ఆలపించి అలరించారు. అనంతరం జరిగిన సభకు డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గాయకులు తాతా బాలకామేశ్వరరావు, తాళ్ళూరి సుధీర్‌లను అతిథులు సత్కరించారు. సంఘం అధ్యక్షుడు మద్దు వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు జేమ్స్ పాండే, బాలస్వామి, మేకల రవీంద్రబాబు కళాకారులను సత్కరించారు.



తాతా బాలకామేశ్వరరావు, తాళ్ళూరి సుధీర్‌లను సత్కరిస్తున్న మద్దు వెంకట స్వామి తదితరులు

AGRI BUSINESS

గుంటూరు - Ch పేట హైవేలో బోయపాలెం దగ్గర మంచి నీటి వసతి గల పొలం మరియు డైరీ ఫార్మ్ & కోళ్ల ఫారంలకు పనికి వచ్చు 10,000 చ॥అ॥ షెడ్స్ అద్దెకు కలవు. 70953 01212.

AUTO

VEHICLES FOR SALE

★**2019 టాటా** మోడల్ ఎక్స్‌ప్రెస్ బస్సు ★**2020 అశోక్** లేలాండ్ స్లీపర్ (వెన్నెల) బ్యాంక్ వారి వేలం ద్వారా అమ్మబడును. వివరములకు ✆ 90301 61117.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers and Distributors for Alkaline Water Bottle Company in Vijayawada. Cont: 89779 24233, 94404 14646.

BUSINESS OFFER

అద్భుత వ్యాపార అవకాశాలు మీ పెట్టుబడికి పూర్తి భద్రత, యూట్యూబ్ ఛానెల్ పార్టనర్స్, సాటిలైట్ ఛానెల్ ఫ్రాంఛైజీస్ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్, Bank FDS, OTT, షార్ట్ ఫిల్మ్స్, షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్, టూరిజం Etc. 8499973335, 7799799567, 7659977788.

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రోడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

BUILDING CONSTRUCTION

పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలగొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. 89771 21212, 98850 16500.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7'' & 8'' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహర మహల్ ఎదురుగా, L.V.R. క్లబ్ ప్రక్కన, గుంటూరు. 98662 22717, 98481 83887.

EDUCATION

డిగ్రీ/ PG/ Complete in One Year (All Groups) Diploma, B.Tech, M.Tech, MBA, MCA, Ph.D etc. Exams in Nov. ✆ 94926 36000, 90691 09109.

రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D&B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc (నర్సింగ్), GNM. Ph:8866977112, 339.

SPOKEN ENGLISH

ఇంగ్లీషు చాలా చాలా చాలా సులభంగా మాట్లాడండి 60 గట్ల ద్వారా రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరు కండి ప్రామాణిక 10/4 అరండల్‌పేట, గుంటూరు. Ph: 94405 39029.

COACHING CENTRES

లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET- 2025 (AP & TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801.

RRB-NTPC **మరియు** అన్ని ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలపై MLC. K.లక్ష్మణరావు గారిచే అవగాహన సదస్సు: 29-9-24, 10AM, బ్రాడీపేట. 99481 04082.

SPOKEN HINDI

Learn Online / Offline Spoken Hindi/ English & French With in 30 Days 100% Guarantee for all ages. Free Demo. ✆ 98495 42456.

DISTANCE EDUCATION

ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA లకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్ పేట, గుంటూరు. 73967 55801.

FINANCIAL SERVICES

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రీలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 90632 90864.

తాడికొండ పెదపరిమి పొలంపై లోన్ (Finance) కావలెను. Contact Only Financiars. Cell: 9550579985.

HEALTH & CARE

మీ ఇంట్లో నుండే సమతుల్య ఆహారం తీసుకుంటూ మీ శరీర బరువు తగ్గించుకోవచ్చు. మరి బరువు తగ్గాలనే ఆలోచన ఉంటే Call: 74165 79795.

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. గుంటూరు:- మాధవి గ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 1, 15 తేదీల్లో లాడ్జిలో మందులు.

HOME NEEDS

MOSQUITO SCREENS

Fiber Glass Netlon Designer Mosquito Screens Flegent Colour Detachable Washable Free Estimation. Durga Prasad. ✆ 86340 02257, 98495 69111.

మెష్‌డోర్స్, విండోమెష్‌లు, కప్‌బోర్డ్స్, కర్టెన్స్, రాడ్స్, బ్లైండ్స్, UPVC Windows వాల్ పేపర్, బాత్‌రూమ్ PVC డోర్స్, సీలింగ్స్, గణేష్ - 99495 25123.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆ 90305 09880, 77021 27789.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale Machine: Tata Hitachi Zaxis-370, 2017 Model, Good Running Condition. For Granite Quarries. Cell: 92469 31684, 92469 31686.

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph: 9246249543, 9000688888.

PROFESSIONAL SERVICES

VAASTU

పరిశోధన అనుభవము గల వాస్తుశాస్త్ర నిపుణులు గౌరు వాస్తు మునియ్య. పాత ఇల్లు వాస్తు మార్పులు చెప్పబడును. క్రొత్త ఇంటి ప్లానులు ఇవ్వబడును. 100% మీ ఇంటి నిర్మాణం అయ్యేంత వరకు అందుబాటులో ఉండగలను. 96409 64570.

REAL ESTATE

GENERAL

విజయవాడ సిటీ రామవరప్పాడు ★ తాడేపల్లి ★ అమరావతి రాజధాని ★ తాడికొండ ★ కంతేరు CRDA లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును. సంప్రదించగలరు. ✆ 97035 38222.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్ ఎస్టేట్, 73823 96677.

గుంటూరు సిటి లిమిట్స్‌లో ఇళ్ళు, ఇళ్ళ స్థలములు, ఫ్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రదించగలరు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. డెవలప్‌మెంట్స్ కొరకు స్థలములు కావలెను. స్కందమాత ఎంటర్ ప్రైజస్ గుంటూరు. 98850 43899.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

కుంచెనపల్లి అపర్ణ అపార్టుమెంట్స్ ఎదురు రోడ్‌లో సూర్య ఫ్లాట్స్ నందు, G+1 బిల్డింగ్ మరియు గీతాంజలి అరవింద వసుంధర విలాస్ దగ్గరలో 21x 50=116 చ||గ|| కొలతలతో ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 79816 36468, 78426 38752.

ఇల్లు కొనుక్కోవడానికి వెతుకుతున్నారా? అయితే సంప్రదించండి Junn's Agency మేము మీరు కోరుకున్న ఏరియాలో మీకు నచ్చిన ఇంటిని మీకున్న budget లో రెండు రోజుల్లో చూపిస్తాం. ✆: 97010 78858.

FLAT FOR SALE

TADEPALLI

తాడేపల్లి/ AIIMS దగ్గరలో 3BHK తేజాస్ రెసిడెన్సీ. S.Ft. 3100/- Only. (Including Cupboards & Ceiling) Ready to Occupy. ✆ 82977 01800.

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ - గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయా కాలనీ నందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

AMARAVATHI ROAD

ప్రీమియం 2BHK, 1024 sft తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిషడ్ 15 ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. రెరా అప్రూవ్‌డ్ ప్రాజెక్ట్ XXX సబ్బుల కంపెని వెనుక, గోరంట్ల. ✆ 94935 85777.

అమరావతి రోడ్, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర గేటెడ్ కమ్యూనిటీలో అన్నివసతులతో కూడిన 2Bhk 1280, 3Bhk 1645 ఫ్లాట్స్ 5,300/- దసరా ఆఫర్. 90308 07472.

BRODIPET

2 Bed Room Flat 1200 Sq.Ft. E/F at Sarada Homes, 2/14 Brodipet Interior works finishing stage Cont: 94400 10110.

అన్నపూర్ణ రెసిడెన్సీ, 6/15, బ్రోడీపేట్‌లో సెమీ ఫర్నిష్డ్ ఫ్లాట్ అమ్మకానికి ఉంది. Ph no: 8105188666, 9989426459.

EENADU eClassifieds

బ్రాడీపేట 6/19 Rainbow Rich Land సూపర్‌డీలక్స్ 1800 Sft. 3 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధంగా E/N కొద్ది ఫ్లాట్స్ కలవు. ✆ 9704139333, 9885700115.

2BHK 1156 Sft కామన్ కార్ పార్కింగ్‌తో నార్త్ ఫేసింగ్ ఫుల్ ఫినిషడ్, 5th ఫ్లోర్ సాత్విక్ శాంతి విహార్ అపార్ట్‌మెంట్, బ్రాడీపేట 1/17-18 మధ్య రేటు: 45 ల॥ 96424 44101: 98496 28582.

GUJJANAGUNDLA

2BHK East facing flat, first floor for 30 Lakhs at SVN colony extension. Contact: 9948413349, 9705493645.

గుంటూరు, SVN కాలనీకి ఆనుకొని ఉన్న తారకరామానగర్ 9వ లైను మెయిన్‌రోడ్‌లో పాయింటీ హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 3000 Sft గల ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మబడును. 92469 68855.

3 BHK 1515 Sft & 2 BHK 1140 Sft. ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ అమ్మకం. పద్మజ క్లాసిక్స్ రత్నగిరినగర్ 4th లైన్ పలకలూరు రోడ్, గుంటూరు. ✆ 9848134628, 9246646625.

SVN కాలనీ ఎక్స్టెన్షన్, తారకరామ నగర్ 2వ లైన్ SR Elite అపార్ట్మెంట్ నందు 4BHK (2890 Sft) వెస్ట్ ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. 100% వాస్తు 94910 34747.

MANGALAGIRI

VJA, మంగళగిరి, ఎత్తైన ప్రదేశము NRI హాస్పిటల్ వెనుక, క్రిస్టల్ గార్డెన్స్ నందు గేటెడ్ కమ్యూనిటీ సౌకర్యంతో స్వీట్ వాటర్‌తో అపార్ట్‌మెంట్ ప్లాట్లు అమ్మబడును. కొనదలచిన వారు సంప్ర: ✆ 98480 82879.

NALLAPADU ROAD

గుంటూరు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం రోడ్డు సాయిబాబా గుడి దగ్గర, అపార్ట్మెంట్, 1స్ట్ ఫ్లోర్, 3B/R, 1528 Sft, గృహప్రవేశానికి సిద్ధముగా ఉన్న, ఈస్ట్ ఫేస్ ఫ్లాట్ అమ్మబడును. # 94400 53007.

INNER RING ROAD

Royal Manor

గృహ ప్రవేశానికి సిద్ధంగా

3 BHK ఫ్లాట్స్ (1900 Sft.)



- క్లియర్ టైటిల్
- 100% వాస్తు
- లగ్జరీ ఎమినిటీస్
- బ్రాండెడ్ మెటీరియల్
- క్వాలిటీ కన్‌స్ట్రక్షన్
- మంచినీటి వసతి

వెంకటేశ్వర కాలనీ, 2వ లేన్, డెకాత్లన్ షోరూమ్ దగ్గర, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, గుంటూరు.

9398251099, 8639619323

TENALI

తెనాలి కొత్తపేట LIC ఆఫీసు ఎదురుగా తూర్పుఫేస్ 130 గ॥లో నూతనంగా నిర్మించిన G+4 నందు 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 90329 95995.

GENERAL

Ready to occupation full finished 2BHK flat's, Green park apartment, Nallapadu, 1230 sq.ft. All are E/F, Rera, SBI Approved, Cell: 97010 78858.

FLATS FOR SALE

గుంటూరు, నవభారత్‌నగర్ 4/3 నందు యాగంటి హైట్స్‌లో 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.402 (1900 Sft., North Face) అమ్మకమునకు కలదు. సంప్ర: 9059800006

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు నందు యాగంటి మెడోస్‌లో 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.204 (2470 Sft., East Face) అమ్మకమునకు కలదు. సంప్ర: 98486 16996

SV ADS

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీటూ ఆక్యుపై 3BHK-2400 Sft, 2BHK-1150 sft ఫుల్లీ ఫినిష్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకం. 94909 60449.

గుంటూరు, JKC కాలేజీ రోడ్డు, విజయపురి కాలనీ, 7 వ లైన్, సీతారామా సిల్వర్స్ అపార్ట్‌మెంట్, 2 BHK, 1242 S.Ft., కారు పార్కింగ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 98485 29738.

రెడీ టు ఆక్యుపై డూప్లెక్స్ (3BHK)-1690, 2BHK-845, 1200 sft ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ఆర్టీసీ కాలనీ గుంటూరు. Ph: 9701162258, 7569916405.

బృందావన్‌గార్డెన్స్ 4వ లైను శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK (2295 Sft) డీలక్స్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 94934 45666.

శ్యామలానగర్ మెయిన్‌రోడ్డు రిక్రూట్‌మెంట్ ఆఫీస్ దగ్గర యోగేష్ ఎస్టేట్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK (2160 Sft) డీలక్స్ లగ్జరీ ఫ్లాట్ అమ్మకం. 94934 45666.

గుంటూరు టౌన్ ఇన్నర్ రింగ్‌రోడ్డు YSR బొమ్మ దగ్గర హంసిని ఎన్‌క్లేవ్‌లో west facing Flat No.202, 1220 s.ft. గల Flat అమ్మబడును. Cont: 97015 41491.

గుంటూరు అరండల్‌పేట 5/3లో చుక్కపల్లి టవర్స్ 2nd ఫ్లోర్ 501 చ॥అ॥ మంచి కండిషన్‌లో ఉన్న సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. Ph: 98493 38355.

నాగార్జున యూనివర్సిటీ దగ్గర, రెయిన్ ట్రీ పార్క్, వాల్ నెట్ అపార్ట్‌మెంట్‌లో, 2 B/R ఫ్లాట్ (1204) అన్ని సౌకర్యములతో అమ్మబడును. ధర: 50 లక్షలు. ✆ 78933 10948, 90004 30155.

గుంటూరు, చంద్రమౌళి నగర్ 7/3 నందు స్వాతి ఎవెన్యూలో, 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 402, (1050 SFT) వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 93915 40788.

గుంటూరు, చంద్రమౌళినగర్ పోస్టాఫీసు ప్రక్క లైనులో సాయిఆదిత్య స్కూల్ ప్రక్కన, సాయి భీమినేని టవర్స్ నందు 2BHK, 1100 Sft 1st ఫ్లోర్‌లో ఫ్లాట్ అమ్మకం కార్ పార్కింగ్ కలదు. నో‌బ్రోకర్స్. 98481 48728.

గుంటూరు, ఉద్యోగ నగర్ 3వ లైన్ (SVN కాలని EXTN) శ్రీ వెంకట సాయి ఆర్కేడ్, 2వ ఫ్లోర్‌లో 1875 SFT, నార్త్ ఫేస్, న్యూ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 94412 55445.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటి గోరంట్ల యాదవులడొంక సాయిసౌధా అపార్ట్‌మెంట్ రోడ్డు 215 చ॥గ॥ 2BHK, 3BHK పడమర ఫేస్ న్యూ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్, మున్సిపల్ వాటర్, బ్యాంక్‌లోన్ 98495 10021.

ARUNDELPETA

గుంటూరు అరండల్‌పేట 16/2 లో డోర్ నెంబర్: 6-16-11, 123 చ॥గ॥లలో 3 అంతస్తుల ఉత్తరం ఫేసింగ్ బిల్డింగ్ అమ్మబడును. రేటు: 2 కోట్లు+ ✆: 98661 21632.

BAPATLA

బాపట్ల, Old బస్‌స్టాండ్ దగ్గర, పాత పెట్రోల్ బంక్ ఎదురు వీధి, కోట వారి వీధి, D.No: 6-6-14, 250 చ||గ|| పాత ఇల్లు అమ్మకానికి కలదు. 70860 67788, 94409 99280.

BRODIPET

బ్రాడీపేట 5/21, పడమర+ఉత్తరం కార్నర్ (21X48) ఫేస్, 118 గ॥, క్రింద 2BHK+ పైన రేకుల ఇల్లు. 16 వేలు అద్దె వచ్చు ఇల్లు అమ్మబడును. 85 LK. 94402 63600.

KOTHAPETA

గుంటూరు, కొత్తపేట, శివాలయం ఎదురు వీధి Dr.No: 12-14-7, ఉత్తరం ఫేసింగ్, 184 చ॥గ॥ స్థలములో 2 బిల్డింగులు కలిగి అమ్మకానికి కలవు. 99855 11611.

TENALI

తెనాలి దగ్గర సోమసుందరపాలెం మెయిన్‌రోడ్డులో 230 గజాలు (G+2) ఇల్లు అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్రదించండి. ✆ 94409 87060, 92484 97778.

తెనాలి: అంగలకుదురు రైల్వేగేటు దగ్గర 113 గ॥లోని పడమర ఫేసింగ్ డాబా యిల్లు CRDA అప్రూవ్ ప్లాన్‌తో అమ్మబడును. లోన్ సౌకర్యం. ✆: 97046 99997.

VIDYANAGAR

గుంటూరు సిటి హౌసింగ్ బోర్డు 1006 sft ప్లాట్ 36 ల, విద్యానగర్ వైశ్యబ్యాంక్ కాలనీలో 3500 sft డూ.హా. 1.75 Cr & పొత్తూరు NH16 దగ్గరలో 2600 sft డు.హా. 2cr. 99669 60009.

GENERAL

అచ్చంపేట దగ్గరలో 3 సెంట్ల స్థలంలో తూర్పు, ఉత్తరం ఫేసింగ్‌లో, మెయిన్ రోడ్ ఆనుకొని డాబా ఇల్లు అమ్మకంనకు కలదు. ✆ 83328 22388, 94943 83812.

గుంటూరు జిల్లా, పెదనందిపాడు (మం), పెదనందిపాడు గ్రామంలో, 5 గదుల డాబా ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 70139 51592.

అతి తక్కువ ధరలో హైవేకి అతి దగ్గరగా 137 గజాల 2 BHK ఇల్లు, 2 షాప్స్, G+1 ప్లాన్‌తో అమ్మబడును. చంద్రబాబునాయుడు కాలనీ, 1st Line Last. ✆ 99594 50665.

85గజాల స్థలములో 2 గదుల తూర్పు ఫేసింగ్ రేకుల ఇల్లు అమ్మబడును. చందన బ్రదర్స్ వెనుక సందులో గుంటూరు. ✆ 98482 67598.

సత్తెనపల్లి టౌన్ మున్సిపల్ ఆఫీస్ ఎదురు సందులో 75 గ॥ల ఉత్తర ఫేస్ గల 2 అంతస్తుల డాబా యిల్లు అమ్మబడును. (36 అ॥ పొడవు 18 అ॥ వెడల్పు) Ph: 98491 84017.

గుంటూరు బ్రాడీపేట 2/21లో 52 లక్షలకే 65 గజాల G+1 ఇల్లు 4 రోడ్ల జంక్షన్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 93810 60509, 95153 85664.

హైదరాబాద్, పెద్దఅంబర్‌పేట హైవే దగ్గరలో మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో MIVAN టెక్నాలజీ కన్‌స్ట్రక్షన్, 4BHK ప్రీమియం లగ్జరీ డూప్లెక్స్ 516 విల్లాస్ సేల్, 4.5 ఎ॥ లగ్జరీ పార్క్, లక్ష SFT లగ్జరీ ప్రీమియం క్లబ్ హౌస్. HMDA & RERA అప్రూవ్డ్. Ph.9666685222.

గుంటూరు, నందివెలుగు రోడ్డులో రైల్వేగేట్ దగ్గర 500 చ॥గ॥, G+1, కమర్షియల్ బిల్డింగ్ 5,000 చ||అ||, 3 ఫేజ్ పవర్, మున్సిపల్ నీరు, బిల్డింగ్ అమ్మబడును. ✆ 94402 57131.

LAND FOR SALE

GENERAL

25 Acers Farm Land Sale @ Piduguralla A.P (Amaravathi) 18 Lakhs per Acer. Cont: 9908228185.

గుంటూరు, పేరేచర్ల, ఎస్సార్ పెట్రోల్ బంకుకి ఆనుకుని ల్యాండ్ కన్వర్షన్ చేసిన ఎ 1.30 సెంట్లు కమర్షియల్ స్థలం అమ్మబడును. సెంటు: 5 లక్షలు. బోర్, కరెంట్ వసతి 99895 91949.

NH-16 సమీపంలో కేర్ డెంటల్ కాలేజ్ వెనుక, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతితో (LP No.7/15) అభివృద్ధి పరచి, ప్రతిపాదిత ORR ను ఆనుకొని 5,780 చ.గ. వెంచర్ అమ్మకమునకు కలదు. సంప్ర. 99597 77928, 89783 69494.

10 సెంట్లు స్థలం అమ్మబడును. (45x96) తూర్పు ఫేసింగ్, 18 అడుగుల రోడ్, వైస్రాయ్ హోటల్ ప్రక్కన, రేపల్లెపట్నం నుంచి పెనుమూడి వెళ్ళే రోడ్డు. Ph: 9505885993, 9393107955.

PLOT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు to అమరావతి రోడ్డు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర మరియు తాడికొండ X రోడ్స్ దగ్గరలో CRDA & RERA అప్రూవ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కొరకు సంప్ర 97014 86924.

BAPATLA

చీరాల, హరిప్రసాద్‌నగర్, రైల్వేస్టేషన్ దగ్గరలో అన్ని సదుపాయలు, ఇళ్ళు ఉన్న మంచి కాలనీలో 8 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మకానికి కలదు. Ph:9618306469.

NALLAPADU ROAD

గ॥ రూ 7 వేలకే CRDA + Rera అప్రూవల్ తో AP రాజధాని అవుటర్ రింగ్ రోడ్డుకి దగ్గరగా, గ్రేటర్ గుంటూరు అమీనాబాద్‌లో 135 గ॥ నుండి ప్లాట్స్ కలవు. 75% బ్యాంక్ లోన్. 86865 62888.

గుంటూరు, ఆదర్శనగర్ నల్లపాడు రోడ్డు నుండి CH పేట రోడ్డు వెళ్ళే దారిలో మెయిన్ రోడ్డు పడమర ఫేసింగ్ 69X104 కొ॥, 815 చ॥గ॥ ఖాళీ స్థలము అమ్మబడును. (కళ్ళం అంజిరెడ్డి గారి గూడెం ప్రక్కన) 80743 37884.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్, మధురనగర్‌లో 200 చ॥గ॥ (33.6X54 కొ॥), వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఓనర్ No 90148 26993.

PATTABHIPURAM

గుంటూరు, శ్యామలానగర్ 12వ లైను పైన వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన 215 చ॥గ॥ (54X36 కొ॥) తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ✆ 98489 95914.

TENALI

తెనాలి, పెదరావూరు ZP హైస్కూల్ రోడ్ వరాల సాయిమందిరం వెనుకరోడ్‌లో పడమర ఫేస్ 370 గ॥ & పశువుల ఆసుపత్రి బజార్‌లో దక్షిణంఫేస్ 312 గ॥ స్థలాలు అమ్మకం. ✆ 89196 10032, 94400 32270.

కొల్లిపర తూములూరు జంక్షన్ నుండి కొల్లిపర వెళ్ళే మెయిన్‌రోడ్ ఆనుకొని పెట్రోల్ బంక్ ఎదురుగా 30 అ॥ రోడ్డు, చుట్టూ ఇళ్ళుతో అన్ని దిక్కుల ఫేసింగ్‌తో 200, 250 గ॥ ప్లాట్లు కలవు. ✆ 80747 88127.

VIDYANAGAR

280 చ॥గ॥ స్థలం అమ్మబడును. సప్తగిరి అపార్ట్మెంట్ పక్కన, లిటిల్ ఫ్లవర్ స్కూల్ Opp రోడ్డు, విద్యానగర్ 1st లైన్, గుంటూరు. 96663 43336.

GENERAL

Guntur to Vijayawada Highway Rain Tree Building Opposite, 460 Sq.Yds. Highway 4th Site. Cont: Direct Owner Venkatesh - 9705999995.

తాడికొండ నుండి తుళ్లూరు వెళ్ళే మార్గంలో 180 గజాలు CRDA అప్రూవ్ ప్లాట్ అమ్మకమునకు కలదు. గజం @16,500/- లు. సంప్ర ✆ 85001 83894.

చిలకలూరిపేట - బైపాస్ రోడ్డుకు చేరువలో, రామ్ శ్రీ అపార్ట్‌మెంట్స్‌కు వెనుక వైపు "అప్రూవ్ లే అవుట్" పడమర ఫేస్ 256 చ॥గ॥ ప్లాట్ నెం - 16 అమ్మకం. Ph: 98663 50527.

చీరాల - ఉడ్ నగర్‌లో ఇండ్ల మధ్యలో తక్షణమే నిర్మాణానికి అనువైన 6 సెంట్లు ఖాళీ స్థలము మున్సిపల్ వాటర్ కన్‌క్షన్‌తో అమ్మకమునకు కలదు. ✆ 98489 11566.

గుంటూరు బస్టాండ్ దగ్గర RT C కాలనీ Extn. అయ్యప్ప నగర్ 1వ లైను నందు 266.66 Sq.yds (40X60) అమ్మబడును. సౌత్ ఫేస్, క్లియర్ టైటిల్ 98494 20824.

చిలకలూరిపేట నరసరావుపేట హైవేలో కావూరు పెట్రోల్ బంక్ ఎదురు, లింగం గుంట్ల నందు DTCP అప్రూవల్ ప్లాట్లు మరియు మార్కాపురం వద్ద ఫామ్ ల్యాండ్స్ తక్కువ ధరలో కలవు. సంప్ర. 93915 26523.

AP రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న రెసిడెన్షియల్ & కమర్షియల్ ప్లాట్లు కొరకు సంప్రదించగలరు. ✆ 92472 41154.

ORR+ అమరావతి - అనంతపూర్ ఎక్స్‌ప్రెస్ హైవే+ హైదరాబాద్ వెళ్ళె 3 హైవేల జంక్షన్ వద్ద 25 ఎకరాల CRDA అప్రూవ్ లే-ఔట్‌లో, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో ప్లాట్స్ కలవు. చ.గ.రూ.7,000/- వరకు బ్యాంక్‌లోన్ సౌకర్యం. 80198 62508.

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డుకి 1 K.M దూరం, అమరావతి రోడ్డు గోరంట్ల సెంటర్‌కి 1.5 KM దూరంలో CRDA అప్రూవల్ Open ప్లాట్స్ కలవు. గజం: 23 వేలు. 99662 01478.

గుంటూరు సిటీ, అరండల్‌పేట 1/3వ లైన్‌కి 60 అ॥ల రోడ్ ఫేసింగ్‌తోను మరియు 2/3 లైన్‌కు 33 అ॥ల రోడ్ ఫేసింగ్ గల 45X90 కొలతలతో ఖాళీస్థలం అమ్మకానికి కలదు. ✆ 93939 37179.

గుంటూరు, నందివెలుగురోడ్డు, 120 అ "మెయిన్ రోడ్డు, వెంకటేశ్వరస్వామి గుడి ఎదురు, 136 చ॥గ॥, (కొ॥ వె॥ 16X లో॥ 65) ఉత్తరం ఫేస్ స్థలం అమ్మబడును. గ॥ 50,000/-. 83285 65074.

గుంటూరు JKC కాలేజీకి, అతి దగ్గరలో 273 చ||గ|| ఖాళీ స్థలం అమ్మకం. కాంపౌండ్ వాల్ & గేట్ కలవు. వెంటనే సంప్రదించండి. ✆ 90002 22989.

గుంటూరు, RTC కాలని మెయిన్‌రోడ్డు, భాష్యం స్కూలు ఎదురు 60 అడుగుల రోడ్డు ఉత్తరం ఫేసింగ్ కమర్షియల్ 225 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. ✆: 94417 17250.

గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్లలో పంచాయతీ ఆఫీసు ఎదురు లైను ఇళ్ళు మధ్యలో 450 గజాల స్థలం మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. 75699 85166.

దసరా ఆఫర్ రిజిస్ట్రేషన్ ఫ్రీ గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్ల నందు 400 చ॥గ॥ ఉత్తరం పడమర కార్నర్ ప్లాట్, 200 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ ఉడా అప్రూవల్ కలిగిన ప్లాట్ అమ్మకం. 95157 14607.

కొండవీడు - బోయపాలెం. ఇన్వెస్ట్ మెంట్ కోసం. CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ రెంటల్ డిమాండ్ ఉన్న అద్భుతమైన ఏరియా. ప్రతి ఒక్కరు కొనగల అనుకూలమైన రేటు. చ.గ.రూ.8,500/-లకే. 93900 37605.

కొలనుకొండ, వడ్డేశ్వరం, KL యూనివర్సిటి దగ్గర తూర్పు ఉత్తర ఫేసులలో అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుకూలమైన 600 గజాల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 93904 78375, 94408 64195.

తాడికొండ CRDA అప్రూవ్ మెగా వెంచర్స్‌లో స్పాట్ రిజిస్ట్రేషన్. 250 గజాల ఈస్ట్ ఫేస్ ప్లాట్స్, 183 గజాల వెస్ట్ ఫేస్ ప్లాట్స్ అమ్మబడును. సం॥ 73962 46599.

గుంటూరు జిల్లా, పెదకాకాని మం, వెనిగళ్ళ గ్రా 6 సెంట్లు తూర్పు+ఉత్తరం ఇళ్ళ స్థలం, రాజధాని, అమరావతి, లింగాపురం ఊరిలో 1ఎ" పొలం, నరుకుళ్ళపాడు 150 గ॥ స్థలం అమ్మబడును. 92467 64887.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు

గుంటూరు, ఆర్.టి.సి. బస్టాండుకు దగ్గరలో నందివెలుగు రోడ్డులోని వస్త్రలత కాలనీ, 120 అ॥ మెయిన్‌రోడ్డు ఫేసింగ్ 3354 చ॥ గజాల కమర్షియల్ స్థలము అమ్మకమునకు కలదు.

✆9493445666

SHOP FOR SALE

GENERAL

Guntur Arundelpet 9/3 లో south facing new commercial space అమ్మబడును. Ph: 9885796021, 8500445720.

LEASE

GENERAL

పల్నాడు జిల్లా, నరసారావు పేట రావిపాడు రోడ్‌లో కమ్మ హాస్టల్ ఎదురుగా గల 26 సెంట్ల ఖాళీ స్థలం లీజుకు ఇవ్వబడును. సంప్ర: 9848159618.

LEASE/ RENT

GENERAL

గుంటూరులోని కొరిటెపాడు సాయి బాబా రోడ్‌లో చైతన్యపురి 4వ లైన్‌లో ఉత్తరం ఫేస్ గల 7 1/2 సెంట్ల ఖాళీ స్థలం అద్దెకు ఇవ్వబడును. సెల్: 94911 20008.

కోటి కాంప్లెక్స్ మొత్తం 4 ఫ్లోర్లు + సెల్లార్ ప్రతి ఫ్లోర్ 2500 Sft ప్రసన్నాంజనేయ స్వామి గుడి ప్రక్కన మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్ రైల్వేగేటు దగ్గర, గడ్డిపాడు, గుంటూరు-1, ✆ : 93466 65750, 81259 30785.

స్కూల్ & కాలేజీ బిల్డింగ్ లీజుకు

గుంటూరుకు అత్యంత చేరువలో నూతనంగా CBSE స్కూల్ మరియు కాలేజీల కొరకు, అన్ని రకముల అనుమతులకు అనుగుణంగా నిర్మించిన భవనములు (55,000 చదరపు అడుగులు) అన్ని సదుపాయాలతో 5 ఎకరాల విస్తీర్ణంలో లీజుకు ఇవ్వబడును.

☎ : వివరాలకు : ☎
94408 40509
93478 76171
94948 05749

TO LET

3 Bed Room - 3000 S.Ft. Furnished a House with 24 Hours Water & Double Car Parking is Available for Rent in Siddhartha Nagar, 2nd Ln., Guntur. Ph: 89789 74666.

3bhk, Suryachandra Apartments, Brodipet, 1/17, Guntur. Cell No: 98499 55036 Tolet.

New 2.5 BHK; 1st Floor Perfect Vastu Flat for Rent in Rohani Residency 1st Ln, Sri Krishna Devaraya Nagar, Near LIC Colony, Guntur. Rent Rs: 13,000/-. ✆ 99086 52361 & 94931 92362.

Premium new 3BHK with Separate Puja Room, Cupboards, Ceiling work. First Floor, Near to LVR Club, Mourya Hotel. Rent 24000, negotiable. Guntur. ✆ 98853 70696.

Chandramouli nagar 7/3, Guntur, 3 BHK Flat/ Srinivasam Apt. Rent 23K. Cont: 99855 71111.

3BHK లగ్జరీ ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును గుంటూరులోని ఎల్.ఐ.సి కాలనీ రెండవ లైను ఆర్.కె రెసిడెన్సీలో. Ph: 9848543217.

గుంటూరు, లాల్‌పురం పక్కన, భవానిపురం కాలనీ (భారతీయ టౌన్‌షిప్‌లో) 2 B/R ఫ్లాట్స్-2, 1st ఫ్లోర్ 8,000/-, 2nd 7,000/-. ఇల్లు అద్దెకు ఇవ్వబడును. 99635 00463.

విజ్ఞాన్ యూనివర్శిటీ మరియు D.V.C. హాస్పిటల్ వడ్లమూడి రోడ్డులో జీవనరాగము అనే అన్నివసతులు గల ఇల్లు (Suite: 39) 39 నెంబరు అద్దెకు కలదు. 98664 86780.

గుంటూరు, శ్రీనివాసరావు తోట, వెంగళరావునగర్, Dr. No. 84-30-2552, మద్ది విజయలక్ష్మి నిలయం 2 BHK, 1st ఫ్లోర్ & 2nd ఫ్లోర్, ఈస్ట్ & వెస్ట్ ఫేస్ అద్దెకు కలవు. 78293 33329.

గుంటూరు, శ్యామలనగర్ 3వ లైన్ X టెన్షన్, బాలకుటీర్ స్కూల్ దగ్గర ఇండిపెండెంట్ హౌస్ 1st ఫ్లోర్, ఈస్ట్ ఫేస్, 2B/R అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. 77021 23808.

గుంటూరు, చంద్రమౌళినగర్ 6/2వ లైన్, యోగేష్ రెసిడెన్సీ 4th ఫ్లోర్, ఫ్లాట్ No 12, 3B/R, ఫుల్ ఫర్నిష్డ్ కార్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు. 99499 92597, 99599 52650.

గుంటూరు, శ్యామలనగర్, 11 వ లైన్‌లో లగ్జరీ A/c, 3BHK, డూప్లెక్స్ బిల్డింగ్ 3500 Sft ఫర్నిచర్ మరియు అన్ని వసతులతో అద్దెకు కలదు. 89199 37765.

గుంటూరు, నవభారత్‌నగర్ 1/3 వ లైన్, ఇండిపెండెంట్ హౌస్ 1st ఫ్లోర్, 2B/R కార్ పార్కింగ్, మంచి నీరు వసతితో అద్దెకు కలదు. 73821 56409.

గుంటూరు, విద్యానగర్ 1/3వ లైను, కమలేష్ ఎస్టేట్, ఫ్లాట్ నెం.8, 3BHK, 3A/C, కార్ పార్కింగ్ సౌకర్యంతో ఫ్లాట్ అద్దెకు కలదు. 99590 60099, 98666 56251.

గుంటూరు సిటీ నెహ్రూనగర్ 5వ లైను డోర్.నెం: 8-6-102 నందు గల డూప్లెక్స్ ఇల్లు నెలకు రూ|| 30,000/- అద్దెకు ఇవ్వబడును. ✆ 99598 17484.

SVN కాలనీ ఎక్స్టెన్షన్, తారకరామా నగర్ 2వ లైన్ SR Elite అపార్ట్మెంట్ నందు 4BHK (2890 Sft) వెస్ట్ ఫేసింగ్ ఫుల్ ఫినిష్ ఫ్లాట్ 3rd ఫ్లోర్‌లో అద్దెకు కలదు. 94910 34747.

2BHK ఇండిపెండెంట్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్‌లో అద్దెకు ఇవ్వబడును. 1/12B బ్రాడీపేట, గుంటూరు. ✆ : 99595 30712.

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్ దివ్యశ్రీ అపార్ట్మెంట్, ఫ్లాట్ no 404, వెస్ట్ పేస్, సింగల్ బెడ్‌రూమ్ అద్దెకు కలదు. 81212 31470, 85007 17895.

గుంటూరు 6/19 బ్రాడీపేట సత్యా క్లాసిక్ అపార్ట్‌మెంట్ నందు 3rd ఫ్లోర్‌లో F.N:- 301 3BHK తూర్పు ఫేసింగ్ ఫ్లాట్ అన్ని వసతులతో అద్దెకు కలదు. ✆ 99890 33318.

గుంటూరు, చంద్రమౌళినగర్ 6/3, ఇండిపెండెంట్ హౌస్ డోర్ నెం. 25-5-210 గ్రౌండ్ ఫ్లోర్ 3BHK, 1600 Sft తూర్పు ఫేసింగ్ కార్‌పార్కింగ్ కలదు. అద్దెకు ఇవ్వబడును. ✆ 99631 52818.

COMMERCIAL

Commercial Space for Hostel, Schools, Banks, Offices, Institutes. Ground, 1st, 2nd Floors, 2/10, Line, Brodipet, Guntur. 98492 22798, 98499 16544.

గుంటూరు చిల్లీస్ రెస్టారెంట్ వెనుక శ్రీరామ్ నగర్ 2 వ లైను నార్త్ ఈస్ట్ ఫేసింగ్ 700 చ||గ|| స్థలము నర్సరీ, గోడౌన్ కొరకు అద్దెకు ఇవ్వబడును. ✆ 97019 99545, 94904 85878.

గుంటూరు; పట్నంబజార్; మెయిన్‌రోడ్డు; పెట్రోల్ బంక్ దగ్గర (DBS బ్యాంక్ బిల్డింగ్) - 1650 Sft; గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు/ ఆఫీసులకు/కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. ✆ 98486 14420.

బిల్డింగ్ అద్దెకు కలదు: PLACE PERECHERLA RING, Sattenapalli Road, 3 Floors each floor 800 sft Granite Flooring with Lift, Office/ Shop/ Showroom/ Clinic. ✆ 98481 30255.

సాంబశివపేట 2వ లైనులో opp మహిళా B.Ed కాలేజ్ గ్రౌండ్ Ist, 2nd ఫ్లోర్స్ 4500 sft స్కూల్స్‌కు ఆఫీసులకు, హాస్పటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 98854 98159, 99633 32226.

గుంటూరు, అరండల్‌పేట 8/1వ లైన్‌లో, కమర్షియల్ బిల్డింగ్ 1 st & 2 nd ఫ్లోర్ సుమారు ఒక్కొక్క ఫ్లోర్ 1100 sft ఆఫీస్‌లకు మరియు సెల్లర్ గోడౌన్ అద్దెకు కలవు. 98481 21169.

తెనాలి కొత్తపేట SBI రోడ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 2000 sft, 1st, 2nd, 3rd ఫ్లోర్స్ ఒక్కొక్కటి 3000 sft సెల్లార్ పార్కింగ్‌తో మొత్తంగా/ విడివిడిగా అద్దెకు ఇవ్వబడును. ✆ 78715 04555.

గేదెలపొరం, తెనాలి దగ్గర కఠెవరం నుండి కోపల్లె వెళ్ళు రోడ్డు ప్రక్కనే ఎ॥ 1.25 మెరక పొలం చుట్టు ఫెన్సింగ్, 2 పెద్ద షెడ్లు, బోరు, 24 గం॥ కరెంటుతో ఉన్నది గేదెలు, కోళ్ళు, గొర్రెలు, కుందేళ్ళు పెంపకానికి అద్దెకు. ✆ 98667 32178.

గుంటూరు బ్రాడీపేట 4/11లో తూర్పు ఫేసింగ్ 1st Floor 1600 చ॥అ॥ RCC బిల్డింగ్ Hostels/Offices గాని అనువైనది. Ph: 70321 37583.

తెనాలి మండలం, నంది వెలుగులో మెయిన్‌రోడ్డు ఫేసింగ్ గల సుమారు 5000 చ॥అ॥ విస్తీర్ణం గల 4 అంతస్తుల బిల్డింగ్ హాస్పిటల్స్, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు మరియు రెసిడెన్సియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 9866045559.

గుంటూరు, పట్టాభిపురం షాదీఖానా రోడ్‌లో లక్ష్మీ విశ్వనాథ్ సూపర్‌బజార్ పైన 1st & 2nd ఫ్లోర్ కమర్షియల్ స్పేస్ (16X40 కొ||) ఒక్కొక్కటి 640 Sft అద్దెకు కలవు. 94900 56388.

గుంటూరు అరండల్‌పేట 3/2 జైన్ టెంపుల్ ప్రక్కన నార్త్‌ఫేసింగ్ గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 94407 68104.

గుంటూరు; లాలాపేట చందన బ్రదర్స్ ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ 800 Sft & 1వ ఫ్లోర్‌లో 800 Sft (క్రింద పైన కలిపి) షాపు/షోరూంకి అద్దెకు ఇవ్వబడును. Ph: 99486 77800.

గుంటూరు శంకర్ విలాస్ సెంటర్ నందు 2500 Sft & షాపులు అద్దెకు & అగతవరప్పాడు 4.40 Ac పొలం అమ్మకమునకు కలదు. 94402 64541, 94403 88471: 93465 73583.

గుంటూరు, అరండల్‌పేట, 9/5 లైన్ నందు 750 Sft గోడౌను అద్దెకి కలదు. సంప్ర॥ 94405 18653.

గుంటూరు, జిన్నాటవర్ ఎదురు, సెంట్రల్ కేఫ్ లాడ్జ్‌లో కింద భాగం బార్ కి, వైన్‌షాప్‌కి, హోటల్‌కి, TV షోరూంకి, లాడ్జ్ కూడా అద్దెకు కలదు. ✆: 0863 2222755, 97019 51555.

గుంటూరు, లాలాపేట, పెద్దపులి సందు, ఖాజా కాంప్లెక్స్, 1st ఫ్లోర్, 20x20 కొలతలు గల కమర్షియల్ షాప్స్ అద్దెకు కలవు. 98482 76193, 87909 94303.

బ్రాడీపేట 6/19 లోని 8 గదులు గల కమర్షియల్ భవనము మరియు వెయ్యి గజాల ఖాళీ స్థలము అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. సంప్రదించు నంబరు: 9394193942.

JOBS

Wanted Field Assistansts for Banking work. Guntur local Male persons only: 63095 33476.

Wanted Lab Technician (Hematology), Nurses, Bus Drivers, Security Guards, and Gardening Workers to work in Sibar Institute of Dental Sciences, Guntur, Interested Persons may call on 98488 85651.

Required exp Marketing Candidates in Construction Field. Salary - Min 20K + TA + DA + Incentive Exp. - Min 2 Years Gender: Male. 99663 84666, 96188 88036.

Lady Accountant: Office at Brundavan Gardens, Guntur. Work Timings: 10.30 A.M. to 7 P.M. Send Resume to Ph: 93951 05875 & 94406 05875.

WANTED Physics teachers 6 to 9th Olympiad foundation course (after noon session only) Katuri Public School Lalpuram. Con: 94901 14496 - 94908 48753.

Wanted ANM-2, Male Nurse-1, Diploma Pharmacy-1, Receptionist (F)-1 to Sri Lakshmi Nursing Home, Amaravathi Road, Naidupet 3rd line, Guntur. 0863 2335507. Interviews at 6.30 PM.

Wanted Electricians & Welders Narasaraopet/ Chilakaluripet Local Persons only. Cont: 90597 28611, Mail: nikamjobs@gmail.com.

Wanted Experienced Faculties to Teach MS Office, C Language, Java, Python, Tally, SAP, Auto CAD, 3DS Max, Revit, Catia, Spoken English. Ph: 82971 81899.

Wanted Qualified & Experienced academic Incharges, Teachers for I to V Classes all Subjects, PET & Receptionist (with computer knowledge) Sumedha High School, NGGO's colony, Guntur. 94408 84154.

TADEPALLI TVS showroom requires fresh & exp Service, Sales TL, Exec's, tele - callers, computer operators. Sal: 12k+. Ph: 91331 98889.

గుంటూరులోని ప్రముఖ యాడెజెన్సీ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఫోటోషాప్ కొరల్‌డ్రా డిజైనర్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సం॥ 99883 99499.

గుంటూరు, కొత్తపేటలోని ప్రముఖ స్కాన్ సెంటర్లో కంప్యూటర్ నాలెడ్జ్ నందు అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. 70135 30866, 79956 69966.

మంగళగిరి, తెనాలి రోడ్డు, hp పెట్రోల్ బంకు పక్కన ఇన్నర్ వేర్‌షాప్‌లో పనిచేయుటకు సేల్స్ మెన్/ సేల్స్ గర్ల్ కావలెను. 83674 66789.

ప్రముఖ మహేంద్ర జనరేటర్ కంపెనీ VJA + గుంటూరు నందు పనిచేయుటకు 10th, Inter, Degree, ITI/ Diploma, Mechanical/ Electrical చదివిన యువకులు & అనుభవం కల లేడీ టెలీకాలర్స్ (విజయవాడలో) కావలెను. ✆ 99488 99699, 98496 51444.

డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. హైదరాబాద్‌లో Min. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే సంప్రదించండి. ✆ 9989374446.

ఫ్రీ కోచింగ్, టెన్త్, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ చదివిన స్త్రీలకు స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ DCA, DTP, టాలీ, C, జావా, పైథాన్ ఫ్రీగా నేర్పి జాబ్ ఇవ్వబడును, బ్రాడీపేట, గుంటూరు. 86390 24439.

గుంటూరు, అమరావతి రోడ్‌లో కోనసీమ కట్స్ మీట్ స్టోర్ నందు షిఫ్ట్ పద్ధతి పనిచేయుట క్లీనింగ్ వర్కర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 81433 91111.

కొత్త కారుకు ఎటువంటి దురభ్యాసాలు లేని ఆరోగ్యవంతుడైన "మంచి డ్రైవర్" కావలెను. అర్హత: 10th పాస్, వ॥ 25 to 35 సం||లు సంప్ర|| Ph: 63017 16895.

గుంటూరు, IPD కాలనీ కమ్మ శేషయ్య గ్రౌండ్, కాటన్ & కాంట్రాక్టర్ క్లాస్ -1 ఆఫీస్ నందు పనిచేయుటకు GST, Tally లో అనుభవము గల అకౌంటెంట్ మరియు 10th క్లాస్ అర్హత కల్గిన డ్రైవర్ కావలెను. 94400 16464.

గుంటూరులో ప్రముఖ Chillies Export కంపెనీ నందు పనిచేయుటకు Tally & GST లో 5 సం॥ అనుభవమున్న Sr.Accountants (M/F) కావలెను. 80560 04856.

ప్రముఖ చిల్లీస్ ఎక్స్‌పోర్ట్ సంస్థ నందు పనిచేయుటకు 3 సం॥ల అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. 90147 42663, 77806 68407.

నిరుద్యోగులకు శుభవార్త ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇప్పించబడును. ఆసక్తి కలవారు సంప్రదించండి. గుంటూరు. ఫోన్: 83284 60518.

గుంటూరు, 4/9, బ్రాడీపేటలో నూతనంగా ప్రారంభిస్తున్న జ్యూయలరీ షోరూం వారికి ఇంటర్/ డిగ్రీ అర్హత, జ్యూయలరీ సేల్స్‌లో అనుభవం ఉన్న సేల్స్‌మెన్స్/ గర్ల్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. 94416 66003.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం||ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

M.S.Office, Excel లో అనుభవం, ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 10-15 వేలు. ఆటోనగర్, తెనాలి. ✆ 94901 57852, 78158 29957.

తెనాలి మద్రాస్ ప్రీమియం కాఫీ షాపు గంగానమ్మపేట/ సుల్తానాబాద్‌లో పార్ట్/ ఫుల్ టైం చేయుటకు యువతీ, యువకులు కావలెను. 8 గం॥ డ్యూటి. ఆకర్షణీయమైన జీతం. ✆ 98851 25515.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

కేంద్రప్రభుత్వ రంగ సంస్థ నందు పనిచేయుటకు ITI చదివి వెల్డర్‌గా పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ట్రైనింగ్ ఇవ్వబడును. జీతం: 16,000/-. Ph: 98480 78290.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

గుంటూరులో ఇంటిపనికి ఆడమనిషి కావలెను. ఉచిత గృహ వసతి కలదు. సం॥ప్ర. 98491 33268 / 81061 93534.

పార్ట్ టైం అండ్ ఫుల్‌టైం World first International Couriers నందు డెలివరీ బాయ్స్ కావలెను. Ph: 77299 65094.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన రెస్టారెంట్ సూపర్‌వైజర్, మీల్స్ అసిస్టెంట్, వెయిటర్స్, క్లీనింగ్ బాయ్స్, కావలెను. ✆ 63050 54647.

బిజినెస్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

గుంటూరు, ఓల్డ్ క్లబ్ రోడ్‌లోని ఆపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు అసిస్టెంట్ కావలెను. జీతం: 8500/- ✆ : 93915 62589.

మెడికల్ షాపులో పనిచేయుటకు హెల్పర్ boy/girl కావలెను. అర్హత: 10th/ ఇంటర్. గమనిక: కనీసం 3 సం॥రాలు ఉండ గలిగే వారు మాత్రమే సంప్ర॥ గుంటూరు. ✆ : 99857 07135.

గుంటూరు సిటీలోనే హాస్పిటల్ నందు పనిచేయుటకు ANM (or) GNM Female నర్సులు కావలెను. నల్లచెరువు 7వ లైను 99859 33649.

రాయల్ ఎన్ఫీల్డ్ షోరూమ్ గుంటూరు నందు పనిచేయుటకు మేనేజర్ (exp.2సం॥), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (M/F, exp.2సం॥), మెకానిక్స్ (గుంటూరు, చిలకలూరిపేట, పొన్నూరు) కావలెను. ✆ 83416 22655, 81430 08501.

ఇంట్లోవుండి పేషెంట్స్‌ను చూసుకొనుటకు Female / Male హైదరాబాద్, విజయవాడలో కావలెను. జీతం 15 వేలు నుండి 20 వేలు 6 నెలలకు 15 వేలు బోనస్ ఇవ్వబడును. ✆ 90325 98983, 96180 47987.

గుంటూరులోని ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ఎక్సెల్; ట్యాలీ తెలిసిన "అకౌంటెంట్ (M/F)" మరియు 2-3 సం॥లు ఆడిటర్ దగ్గర పనిచేసిన వారికి ప్రాధాన్యత కలదు. సంప్ర॥ Ph: 87902 33667.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP. మంచానున్న వృద్ధులు, పేషెంట్లను, బేబికేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

లేడి అకౌంటెంట్ గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన శాలరీ కలదు. సంప్ర: 92982 51344.

ఏటుకూరు రోడ్డు; పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ప్రత్తిమిల్లు కంపెనీలో పనిచేయుటకు "సూపర్‌వైజర్లు మరియు వేబ్రిడ్జి ఆపరేటర్లు" కావలెను. సంప్ర॥ 8.30 AM to 12.00. Ph: 98481 53901.

Boiler Operators (First Class) & Solvent Operators కావలెను. సంప్ర॥ అర్జున సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్రై॥ లి॥; పేరేచర్ల, Ph: 96662 99986.

గుంటూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ మరియు రిసెప్షనిస్ట్. రూమ్ సర్వీస్ బాయ్స్, వాచ్‌మెన్ కావలెను. సంప్ర: ✆ 97011 71116.

EAMCET - మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ చెప్పుటకు ఫ్యాకల్టీ కావలెను. సంప్ర. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3 అరండల్‌పేట, గుంటూరు. 73967 55801.

VODAFONE idea లో తెనాలి మరియు పరిసర ప్రాంతాలు మంగళగిరి మరియు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సేల్స్ ప్రమోటర్లు (M/F) కావలెను. జీతం - 12 వేలు + ఇన్సెంటీవ్స్. ✆ 77991 22338, 99666 66573.

RAMCO engg co లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు ఎలక్ట్రికల్ సూపర్ వైజర్ కావలెను. 94402 60714.

ప్రముఖ Ltd, కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు టీమ్‌లీడర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు & టెలికాలర్స్ కావలెను. 9912887023/ 8341118364.

WANTED

Kusalava Hyundai Requires below people to work at Guntur Branch.

Sales Managers - 1 No's (3 -5 Yrs Exp in Sales)

Sales Consultants - 10 No's (1 - 2 Yrs Exp in Sales)

Send Your resume to jd.i@kusalava.com 9550179110

FACULTY/ TEACHERS

NATCO School Of Learning Managed By Hippo Campus is Looking for Senior Teachers - Experience with CBSE and Good Communication Skills. Send your CV to 2401@hippocampus.in +91 81068 00119.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో హరికేన్ హెలెనా తీవ్రతకు ఇంటిపై పడ్డ భారీ వృక్షం

అమెరికాలో హెలెనా బీభత్సం.. 52 మంది మృతి

ఫ్లోరిడా: అతి తీవ్రమైన హరికేన్ హెలెనా ఆగ్నేయ అమెరికాలో విధ్వంసం సృష్టిస్తోంది. తుపాను కారణంగా కనీసం 52 మంది మృతి చెందినట్లు అధికారులు పేర్కొన్నారు. ఫ్లోరిడా, జార్జియా, నార్త్ కరోలినా, సౌత్ కరోలినా, వర్జీనియా రాష్ట్రాల్లో కేటగిరీ- 4 హరికేన్ ప్రభావం అధికంగా ఉందన్నారు. హెలెనా తుపాను కారణంగా దాదాపు 52 మంది మృతి చెందగా.. అందులో ముగ్గురు అగ్నిమాపక సిబ్బంది, ఓ 89ఏళ్ల వృద్ధురాలు, ఒక మహిళ, ఆమెకు నెల క్రితం జన్మించిన కవలలు సైతం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. జార్జియాలోని పలు ఆసుపత్రుల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఫ్లోరిడాలో తుపాను తీరం దాటేటప్పుడు గంటకు 225 కి.మీ. వేగంతో గాలులు వీచినట్లు అధికారులు పేర్కొన్నారు. అట్లాంటాలో 48 గంటల్లో 28.24 సెం.మీ.ల వర్షపాతం నమోదవగా.. 1886లో నమోదైన 24.36 సెం.మీ. రికార్డును బద్దలు కొట్టినట్లు తెలిపారు ఇదిలా ఉండగా.. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.


16 ఏళ్లకే ఉగ్రబాట

- 32 ఏళ్లకే హెజ్‌బొల్లాకు అధినేత
- కూరగాయల వ్యాపారి కుమారుడు నస్రల్లా ప్రస్థానమిదీ..

ఈనాడు ప్రత్యేక విభాగం

లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హెజ్‌బొల్లా అధినేత షేక్ హసన్ నస్రల్లా మృతి చెందాడు. మిలిటెంట్ సంస్థ అయిన హెజ్‌బొల్లాను నడిపించడంలో అతడిదే కీలక పాత్ర. దీంతో అతడిని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ శుక్రవారం జరిపిన దాడిలో నస్రల్లాతోపాటు అతడి కుమార్తె మరణించింది. షియా మత పెద్దగా ఆ వర్గంలో గౌరవమైన సయ్యద్ పేరును కలిగి ఉన్న నస్రల్లా మరణం హెజ్‌బొల్లాకు భారీ దెబ్బే. పశ్చిమాసియాలో ప్రభావం చూపగల వ్యక్తిగా పేరొందిన నస్రల్లా బీరుట్ తూర్పు శివారు ప్రాంతంలోని బౌర్జ్ హమూద్‌లో జన్మించాడు. బాల్యం అక్కడే గడిచింది. అతడి తండ్రి అబ్దుల్ కరీం ఓ చిన్న కూరగాయల దుకాణం నడిపేవాడు. తొమ్మిది మంది తోబుట్టువుల్లో పెద్ద వాడైన నస్రల్లా.. చిన్నప్పుడే మత విద్యను అభ్యసించాడు. ఇరాక్‌లోని నజాఫ్‌లో ఉన్న మత విద్యా సంస్థలో 3 ఏళ్లపాటు చదువుకున్నాడు. 16 ఏళ్ల వయసులోనే షియా పొలిటికల్, పారామిలిటరీ గ్రూప్ అయిన అమల్ ఉద్యమంలో చేరాడు. ఫాతిమా యాసిన్‌ను పెళ్లి చేసుకున్నాడు. అతడికి నలుగురు పిల్లలున్నారు.

ఇరాక్ నుంచి బహిష్కరణ



షియాల తరపున ఆందోళనల్లో పాల్గొంటున్నాడని పేర్కొంటూ నస్రల్లాను 1978లో సద్దాం హుస్సేన్ ఇరాక్ నుంచి బహిష్కరించాడు. అప్పుడే తన రాజకీయ మెంటార్ అబ్బాస్ అల్-ముసావీతో పరిచయం ఏర్పడింది. లెబనాన్‌ను ఇజ్రాయెల్ ఆక్రమించడంతో 1982 జూన్‌లో హెజ్‌బొల్లా ఏర్పాటైంది. అమల్‌లో పొందిన శిక్షణతో హెజ్‌బొల్లా బాధ్యతలను నస్రల్లా చేపట్టాడు. 1992లో ఇజ్రాయెల్ జరిపిన హెలికాప్టర్ దాడిలో ముసావీ మృతి చెందడంతో హెజ్‌బొల్లా అధినేతగా నస్రల్లా నియమితుడయ్యాడు. అప్పుడు అతడి వయసు 32 ఏళ్లు.

పవర్ బ్రోకర్‌గా..

లెబనాన్ రాజకీయాల్లో అత్యంత ప్రభావిత పవర్ బ్రోకర్‌గా నస్రల్లా ఎదిగాడు. ఆరోగ్యం, విద్య, సామాజిక సేవా కార్యక్రమాల్లో అతడిదే ఆధిపత్యం. ఇరాన్ ప్రాంతీయ శక్తిగా ఎదగడానికి సహకరించాడు. జెరూసలెంకు స్వేచ్ఛ కల్పించాలనేది అతడి లక్ష్యం. ఇందుకోసం యూదులంతా తమ స్వదేశాలకు వెళ్లి పోవాలని, అప్పుడు ఏకైక పాలస్తీనాలో ముస్లింలు, యూదులు, క్రైస్తవులు స్వేచ్ఛగా నివసిస్తారని అంటుండేవాడు. రాజకీయ, మిలిటెంట్ నేతగా ఎదిగిన నస్రల్లా.. లెబనాన్ సరిహద్దులు దాటి ప్రభావంచూపే నేతగా ఎదిగాడు.

■ దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఇజ్రాయెల్‌తో హెజ్‌బొల్లా చేసిన భీకర పోరాటాల తర్వాత నస్రల్లా పేరు అరబ్ దేశాల్లో మార్మోగింది. 18 ఏళ్లపాటు దక్షిణ లెబనాన్‌ను ఆక్రమించుకున్న ఇజ్రాయెల్ దళాలు 2000లో జరిగిన యుద్ధం తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయాయి. నాటి పోరులో నస్రల్లా నేతృత్వంలో హెజ్‌బొల్లా కీలక పాత్ర పోషించింది. ఆ తర్వాత 2006లో లెబనాన్‌లో 34 రోజులపాటు జరిగిన యుద్ధంలో ఇజ్రాయెల్‌ను ఓడించడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. అప్పటి నుంచే ఇజ్రాయెల్‌కు బద్ధ శత్రువుగా మారాడు.

ఎప్పుడూ బంకర్లలోనే!

నస్రల్లాను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ అనేక సార్లు ప్రయత్నించింది. ఈ హత్యాయత్నాల నుంచి తప్పించుకునేందుకు అతడు ఎప్పుడూ బంకర్లలోనే ఉండేవాడంటారు. ఇప్పటికీ అతడి స్థిర నివాసం ఎక్కడదన్నది ఎవరికీ స్పష్టంగా తెలియదు.

ప్రాంతీయ యుద్ధభయం?

- మరింత తీవ్రం కానున్న ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా ఘర్షణ
- గట్టిగా మద్దతివ్వనున్న ఇరాన్!

హెజ్‌బొల్లా అధినేత నస్రల్లా హత్యతో పశ్చిమాసియా ప్రాంతీయ యుద్ధం దిశగా పయనిస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయి. హమాస్‌కు మద్దతుగా దాదాపు ఏడాదిగా ఇజ్రాయెల్‌పై పోరాడుతున్న బలమైన హెజ్‌బొల్లాకు నస్రల్లా మృతితో గట్టి దెబ్బ తగిలింది. దీంతో హెజ్‌బొల్లా మరింత తీవ్రంగా ఇజ్రాయెల్‌పై విరుచుకుపడే అవకాశముంది. దీనికి ఇరాన్ గట్టిగా మద్దతిచ్చే అవకాశముంది. నస్రల్లాకు లెబనాన్‌లోనే కాకుండా సిరియా, ఇరాన్‌లలోనూ మద్దతుంది. ఇది ప్రాంతీయ యుద్ధానికి దారితీసే అవకాశముందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

■ ప్రాంతీయ యుద్ధంలో ఇరాన్ పాల్గొనే అవకాశం లేకపోలేదని ఈ ప్రాంత రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

■ ఇజ్రాయెల్‌పై యెమెన్, లెబనాన్, సిరియా తీవ్రంగా విరుచుకుపడే అవకాశముంది. ఈ దాడులకు ఇరాన్ అండగా నిలవనుంది.

■ ఇరాన్‌ను బలహీనపరచాలనే లక్ష్యంతో ఉన్న ఇజ్రాయెల్.. దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని చూస్తోంది. తద్వారా అమెరికాను రంగంలోకి దింపాలనేది దాని వ్యూహం.

■ ప్రత్యర్థులు అణు బాంబులను వినియోగించే దాకా ఇరాన్ వాటిని ప్రయోగించే అవకాశం లేదు. ఎందుకంటే ఆ దేశం దగ్గర అవి ఉన్నాయా లేదా అనేది తెలియడం లేదు. ఈ విషయాన్ని తెలుసుకోవాలని ఇజ్రాయెల్ కూడా ప్రయత్నిస్తోంది.



ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో శనివారం ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నిరసనకారులు

బలంగానే హెజ్‌బొల్లా

ఇటీవల హెజ్‌బొల్లా కీలక కమాండర్లలో దాదాపు అందరినీ ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. అయినా ఇంకా చాలా మంది ఆ మిలిటెంట్ సంస్థలో ఉన్నారు. ఆయుధాలను ఎలాగూ ఇరాన్ సరఫరా చేస్తుంది. గైడెడ్, దీర్ఘ శ్రేణి క్షిపణులు దాని దగ్గర ఉన్నాయి. ఇజ్రాయెల్ సైనిక, పౌర లక్ష్యాలను అది దెబ్బ తీయగలదు. గతంలోనూ దాడులతో ఇజ్రాయెల్‌ను దెబ్బతీసింది. ఉత్తర ఇజ్రాయెల్‌పై కొద్ది రోజుల్లో దాడి జరగడం ఖాయమని హెజ్‌బొల్లా వ్యవహారాలను అధ్యయనం చేసే అమల్ సాద్ అభిప్రాయపడ్డారు. గత బుధవారం బాలిస్టిక్ క్షిపణితో ఏకంగా టెల్ అవీవ్‌పైనే హెజ్‌బొల్లా దాడికి దిగడం దీనికి ఉదాహరణ అని ఆయన వ్యాఖ్యానించారు.



ఈ ఒక్క నైపుణ్యం ఉంటే మీకు తిరుగుండదు

మీరు ఎలాంటి నైపుణ్యాలు నేర్చుకోవాలనుకున్నా, ఏ రంగంలో స్థిరపడాలనుకున్నా అన్నింటికన్నా ముందు నేర్చుకోవాల్సిన శక్తిమంతమైన నైపుణ్యం ఒకటుంది. అదేంటంటే ఎలాంటి కఠిన పరిస్థితులు ఎదురైనా, ఎన్ని అవాంతరాలు వచ్చినా మీ ప్రయత్నాలను ఆపకపోవడం. మీ పనులు ప్రణాళిక ప్రకారం సాగకపోయినా, మీ బృందసభ్యులు నిరుత్సాహంతో తప్పుకొంటున్నా మీరు మాత్రం వెనకడుగు వేయొద్దు. ప్రయత్నాలను ఆపేద్దామనే ఆలోచన వచ్చిందంటే మీలో ఎన్ని నైపుణ్యాలున్నా వృథానే.

– కీగెన్ హడ్లీ, స్ట్రాటజిక్ స్టోరీ టెల్లర్

ఉగ్రవాదుల కాల్పుల్లో హెడ్ కానిస్టేబుల్ మృతి

అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌కు గాయాలు

జమ్ము: ఉగ్రవాదులతో జరిగిన పోరాటంలో ఓ హెడ్‌కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోగా.. అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్(ఏఎస్సై) గాయపడ్డారు. జమ్మూ-కశ్మీర్‌లోని కఠువా జిల్లాలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని కోగ్-మండ్లి గ్రామంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా గాలింపు చేపట్టాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ముష్కరులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని వెల్లడించారు. ఈ ఘటనలో ఓ హెడ్‌కానిస్టేబుల్ మృతిచెందగా. . ఏఎస్సై గాయపడ్డారని పేర్కొన్నారు.

కుల్గాం జిల్లాలో ఇద్దరు ముష్కరుల హతం

శ్రీనగర్: జమ్మూ-కశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఇద్దరు ముష్కరులను భద్రతాదళాలు మట్టుబెట్టాయి. ఈ ఘటనలో ఓ అధికారి సహా ఐదుగురు భద్రతా సిబ్బంది కూడా గాయపడినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.

జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీతో

భాజపా సర్కారు ఖాయం: మోదీ



జమ్మూ: జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో శనివారం నిర్వహించిన తుదివిడత ఎన్నికల ప్రచారసభలో మోదీ మాట్లాడారు. "జమ్మూకశ్మీర్‌లో మొదటిసారిగా భాజపా ప్రభుత్వం ఏర్పాటు కానుంది. పూర్తి మెజారిటీతో అధికారంలోకి వస్తాం" అని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని అర్బన్ నక్సల్స్ ప్రభావితం చేస్తున్నారని ప్రధాన ప్రతిపక్షంపై మరోమారు విరుచుకుపడ్డారు. ఎన్సీ, పీడీపీ, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగానికి అతిపెద్ద శత్రువులని.. ఈ మూడు కుటుంబ పార్టీలను ప్రజలు మళ్లీ కోరుకోవడం లేదన్నారు. జమ్మూకశ్మీర్ ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని.. అవినీతి, ఉగ్రవాదం, వేర్పాటువాదం ఊసు లేని ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇక్కడి పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలని ఆశిస్తున్నారన్నారు. తొలి రెండు దశల్లో భారీ పోలింగు నమోదవడం దీనికి సూచికగా ప్రధాని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చిన నిర్ణయం తాత్కాలికమేనని, త్వరలో భాజపా సర్కారు ఈ ప్రాంత రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తుందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన జవాన్ల విలువ కాంగ్రెస్‌కు తెలియదంటూ ఆ పార్టీపై మోదీ ధ్వజమెత్తారు. "2016లో ఇదే రోజున (సెప్టెంబరు 28) సర్జికల్ స్ట్రైక్ జరిగింది. శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడి చేయగలిగిన సరికొత్త భారత్‌ను నాడు ప్రపంచమంతా చూసింది. ఈ దాడులపై కాంగ్రెస్ పాక్ భాషలో మాట్లాడి ఆధారాలు కోరింది" అని ప్రధాని విమర్శించారు.

అమరుల కుటుంబాలకు రూ.2 కోట్లు

- రైతు సంక్షేమానికి కొత్తగా కమిషన్
- హరియాణాకు కాంగ్రెస్ మరిన్ని హామీలు

చండీగఢ్: హరియాణాకు చెందిన సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేయాల్సి వస్తే వారి కుటుంబాలకు రూ.2 కోట్ల చొప్పున పరిహారం ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. రైతు సంక్షేమానికి కొత్తగా ఒక కమిషన్‌ను నియమిస్తామని, వారికి డీజిల్‌ను రాయితీపై సరఫరా చేస్తామని తెలిపింది. శాసనసభ ఎన్నికల ప్రణాళికలో ఏడు గ్యారంటీలను ఇదివరకే పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ తాజాగా దానికి మరిన్ని చేర్చింది. హరియాణా పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్, శాసనసభ విపక్ష నేత భూపీందర్‌సింగ్ హుడ్డా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ తదితర నాయకులు శనివారం వీటిని విడుదల చేశారు. అన్ని వర్గాలతో చర్చించి, ఆర్థిక భారాన్ని గమనంలో తీసుకుని కొత్త హామీలు ఇస్తున్నట్లు వారు తెలిపారు. సాగు చట్టాల రద్దు కోసం పోరాటంలో అమరులైన రైతులకు స్మారక చిహ్నం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది.

హరియాణా సంపదను భాజపా లాక్కొంది: రాహుల్

దిల్లీ: పదేళ్లుగా హరియాణా కష్టాల్లో ఉందని, త్వరలో అధికారంలోకి రానున్న తమ ప్రభుత్వం వాటిని తీర్చి ప్రజాకాంక్షలను నెరవేరుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల అదనపు మ్యానిఫెస్టో విడుదల అనంతరం శనివారం ఆయన 'ఎక్స్'లో భాజపాపై విమర్శలు గుప్పించారు. "హరియాణా ప్రజల కలల్ని, సంపదను, అధికారాన్ని భాజపా లాగేసుకుంది. యువత ఆశల్ని అగ్నివీర్ పథకం, నిరుద్యోగం; మహిళల స్వయం సమృద్ధిని ద్రవ్యోల్బణం దూరం చేశాయి. రైతుల హక్కుల్ని నల్ల చట్టాలు, చిన్న వ్యాపారస్థుల లాభాలను పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ దెబ్బతీశాయి" అని దుయ్యబట్టారు.

హృదయమా.. పదిలమా..!


ప్రపంచ గుండె దినోత్సవం నేడు

నరసరావుపేటకు చెందిన ఓ వ్యక్తి(27) ఛాతి నొప్పి, అసౌకర్యంతో ఆసుపత్రికి వచ్చాడు. గుండె నొప్పి అన్న అనుమానం వచ్చినప్పటికీ తక్షణ వైద్య సహాయం కోసం ప్రయత్నించలేదు. గుండెలోని రక్తనాళాలు ఎక్కువగా పూడిపోయాయి. గడ్డకట్టిన రక్తం కరిగించేందుకు మందులు వాడుతున్నారు. ఆసుపత్రికి ఆలస్యంగా వచ్చినందున అతని ఆరోగ్య పరిస్థితి క్లిష్టంగా ఉంది. పొగ తాగడం, మద్యపానంతోనే గుండె పోటు వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు.

గుండె నొప్పితో ఓ రోగి(34) సత్తెనపల్లి ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ వైద్యులు వెంటనే జీజీహెచ్ కార్డియాలజీ విభాగం వైద్యులతో సంప్రదించి సూదిమందు ఇచ్చారు. వ్యాధి తీవ్రత తగ్గకపోవడంతో వెంటనే జీజీహెచ్‌కు తరలించారు. గుండెలోని రక్తనాళాల్లో పూడిక ఉందని నిర్ధారించుకుని అతనికి స్టెంట్ అమర్చి రక్త సరఫరా నిలిచిపోకుండా చూశారు. దీర్ఘకాలంగా ఒత్తిడిలో గడుపుతున్నందునే గుండెపోటు కనిపించిందని వైద్యులు గుర్తించారు.

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే

మన ప్రాణాలను నిలబెట్టేది గుండేనని తెలుసు.. అయినా దాన్ని కనిపెట్టుకుని కాపాడుకోవడంలోనే ఎక్కడో తడబడుతున్నాం. జిల్లాలో గుండె జబ్బులతో మరణాలు ఎక్కువే. ఇందులో పిల్లలు, యువకులు, స్త్రీలు, వృద్ధులు అన్ని వయసుల వారూ ఉంటున్నారు. దీనివల్ల కుటుంబాలు కకావికలమైపోతున్నాయి. నిజానికి ఇవన్నీ చాలావరకూ నివారించదగ్గ మరణాలే. మనం ఆరోగ్యకర బాటలో పయనిస్తే చాలు.. గుండె జబ్బులు మన జోలికి రావు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకర బాట పడదాం రండి అంటూ ప్రత్యేకంగా పిలుపిస్తోంది ప్రపంచ హృదయ సమాఖ్య. దీనిపై 'న్యూస్‌టుడే' కథనం ఇది.



జీజీహెచ్‌లో పరీక్షలు: గుండెలో పూడికలు ఉన్నాయా? లేదా? అన్నది నిర్ధారించుకునేందుకు సర్వజనాసుపత్రిలో ఈసీజీ, ఎకో కార్డియోగ్రామ్(ఎకో), ట్రెడ్ మిల్ టెస్ట్(టీఎంటీ) వంటి పరీక్షలు చేస్తారు. కొంతమంది మూడు పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ పరీక్షల ఆధారంగా గుండెలోని రక్తనాళాల్లో ఎక్కడైనా పూడికలున్నట్టు బలంగా అనుమానిస్తే యాంజియోగ్రామ్ పరీక్షకు పంపిస్తారు. గుండె జబ్బుల చికిత్స కోసం వచ్చే వారు సోమవారం నుంచి శనివారం వరకు పొరుగు రోగుల విభాగంలో 10బి గదికి రావాలి. ముందుగా పేరు నమోదు చేయించుకోవాలి. ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే తప్పకుండా తీసుకు రావాలి. అత్యవసర విభాగంలో 24 గంటలూ సేవలందుతాయి.

లక్షణాలు ఇలా..

ఆయాసం, నీరసం నిస్సత్తువ, దవడ, చేయి, మెడ నొప్పులు, ఛాతి నొప్పి, కడుపు నొప్పి, గుండె దడ

ముప్పులు ఇవి

పొగతాగడం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం, మానసిక ఒత్తిడి, ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవడం


సర్వజనాసుపత్రి గుండె జబ్బుల విభాగానికి వచ్చిన రోగుల గణాంకాలు

సంవత్సరం	రోగులు
2015	28,059
2016	37,015
2017	47,178
2018	53,648
2019	57,360
2020	14,220
2021	28,324
2022	24,148
2023	42,644
2024	35,096 (ఇప్పటివరకు)



క్యాథ్‌ల్యాబ్

తాత్సారం చేయకుండా ఈసీజీ తీయించుకోవాలి



గుండెపోటు నిర్ధారణలో ఈసీజీ తేలికైన పరీక్ష. గుండె నొప్పి అని అనుమానం ఉంటే అత్యవసరంగా ఈ పరీక్ష చేయించుకోవాలి. గుండెపోటు తీవ్రమైన సమస్య. అందువల్ల కొత్తగా ఏవైనా ఇబ్బందికర లక్షణాలు కనిపిస్తే తాత్సారం పనికిరాదు. మనకు మనమే సమాధాన పడడం తప్పు. అసలు కారణమేమిటన్నది ఆసుపత్రికి వెళ్లి నిర్ధారించుకోవడం మంచిది. ఒకవేళ గుండెపోటుతో ముడిపడిన లక్షణాలైతే ముందుగానే జాగ్రత్త పడడానికి వీలుంటుంది. **- ఆచార్య శ్రీకాంత్, గుండె జబ్బుల విభాగాధిపతి, సర్వజనాసుపత్రి, గుంటూరు**

సామాజిక రుగ్మతలపై కవిత్వంతో జాషువా తిరుగుబాటు



జాషువా విగ్రహానికి నివాళులర్పిస్తున్న డొక్కా మాణిక్య వరప్రసాద్, లక్ష్మణరావు, లక్ష్మణరెడ్డి తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కవిత్వంతో సామాజిక రుగ్మతల మీద తిరగబడిన గొప్ప యోధుడు గుర్రం జాషువా అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. మహాకవి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి శనివారం పూలమాలలు వేశారు. జాషువా కళాపీఠం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ జాషువా అనేక అవమానాలు ఎదుర్కొన్నా..కుంగి పోలేదన్నారు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని తిరగబడి ధీరుడిగా వెలుగొందాడన్నారు. తిరుపతి వేంకట కవుల్లో ఒకరైన చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి జాషువా కాలికి గండపెండేరం తొడిగి గౌరవించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. శాసనమండలి సభ్యుడు కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ, నవయుగ కవి చక్రవర్తి తదితర బిరుదులు, పురస్కారాలు ఎన్నో జాషువాను వరించాయని, అంతటి మహనీయుడు గుంటూరు జిల్లాకు చెందిన వారు కావడం అదృష్టమన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ నగరంలో జాషువా భవన్, జాషువా సమాధి సుందరీకరణ పనులు గత ప్రభుత్వంలో ఎక్కడివక్కడే నిలిచి పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం నిలిచిన పనులను పూర్తి చేసి మహాకవి జాషువాకు నివాళులర్పించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పుసులూరి విజయ్‌కుమార్, హైకోర్టు న్యాయవాది చందవోలు శోభారాణి, వివిధ సంఘాల ప్రతినిధులు మాదా రాధా, జిలానీ, రాజపుత్ర సత్యంసింగ్, మెరిగల మణికుమార్, బత్తుల కోటేశ్వరరావు, శంకూరి రాజారావు, పాగళ్ల ప్రకాష్, పినపాటి మోహనరావు, గడ్డం ఎలీషా, దాసరి జాన్‌బాబు, అత్తోట జోసఫ్, ప్రభాకర్ బెజవాడ, నల్లపు నిలాంబరం, వైకే, తాటికొండ నరసింహారావు, వీరమణి పాల్గొన్నారు. పద్య గాయకులు బాబూరావు, చంద్రపాల్, హార్మోనిస్ట్ సలీంబాబు తదితరులు జాషువా పద్యగానంతో నివాళులర్పించారు.

టెట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి రోజా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అక్టోబర్ 3వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ఏపీ టెట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డీఆర్వో ఛాంబర్‌లో శనివారం టెట్ పరీక్షల నిర్వహణపై అనుబంధ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. డీఆర్వో రోజా మాట్లాడుతూ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. వైద్య సదుపాయాలతోపాటు కేంద్రాలకు వెళ్లేందుకు అవసరమైన రవాణా వసతి కల్పించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీఈవో శైలజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుంటూరు సర్వజనాసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స



రోగితో కిరణ్‌కుమార్, వెంకటేశ్వరరావు తదితరులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: కడుపులో నొప్పి, తీవ్రమైన జ్వరం, కామెర్లు.. ఎన్ని ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఫలితం కనిపించక చివరికి సర్వజనాసుపత్రికి వచ్చిన ఓ వ్యక్తికి వైద్యులు అరుదైన శస్త్రచికిత్సతో సాంత్వన కలిగించారు. జీజీహెచ్‌లో శనివారం సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాధిపతి వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన ఎం. వెంకటేశ్వరరావు గత కొన్నాళ్లుగా కామెర్ల వ్యాధితో బాధపడుతున్నారు. స్టెంట్ అమర్చినా.. ఫలితం లేనందున అనేక ఆసుపత్రులకు వెళ్లారు. అయినా తగ్గలేదు. ఇటీవల జీజీహెచ్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగానికి రాగా వైద్య పరీక్షలు నిర్వహించగా క్లోమ గ్రంథి క్షీణించి పిత్తాశయనాళం మూసుకుపోయినట్లు గుర్తించామన్నారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే సర్జరీ చేయాలని నిర్ణయించామన్నారు. ఆపరేషన్ జాప్యం జరిగితే అత్యంత ప్రమాదకరంగా కూడా పరిణమించొచ్చన్నారు. అందువల్ల ఈనెల 18న సర్జరీ చేశామన్నారు. దీన్ని వైద్య పరిభాషలో క్రానిక్ పాంక్రియాటైటిస్, బినైన్ బిలియరీ స్ట్రిక్చర్ అపరేషన్ సైడ్ టు సైడ్ అంటారని తెలిపారు. ఇది అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సని వివరించారు. సర్జరీ విజయవంతమైనందున రోగిని శనివారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. ఈ చికిత్సలో కోటి వెంకటేశ్వరరావుతోపాటు సత్యదేవ్, వంశీ, పోలయ్య, శాంసన్‌దేవ్, శ్వేత, దీప్తి, శాలిని తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

గొప్ప తత్వవేత్త సచ్చిదానందమూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ గంగాధర్

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ప్రపంచంలోనే రాడికల్ ఫిలాసిఫర్‌గా తెలుగు వ్యక్తి పద్మవిభూషణ్ గ్రహీత కొత్త సచ్చిదానందమూర్తి నిలుస్తారని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ చెప్పారు. ఆయన శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని శనివారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో వీసీ వెల్లడించారు. ఈనెల 30న ఏఎన్‌యూలో నిర్వహించే జయంతి ఉత్సవాలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారని చెప్పారు. ఆయన జీవిత చరిత్రను శిష్యులు (దిల్లీ విశ్వవిద్యాలయం) అశోక్ వోహ్రా రచించారని, ఆ పుస్తకాన్ని, ఫైన్ ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు శ్రీనివాస్ రూపొందించిన కొత్త విగ్రహాన్ని వెంకయ్యానాయుడు ఆవిష్కరిస్తారన్నారు. అక్టోబరు 1 సాయంత్రం సదస్సు ముగింపు వేడుకలను ఏర్పాటుచేశామని వీసీ తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సుకు 30 పరిశోధన పత్రాలు వచ్చాయని చెప్పారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలోనూ సచ్చిదానందమూర్తి చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, సదస్సు కన్వీనర్ ఆచార్య త్రిమూర్తి రావు, ఆచార్య చెన్నారెడ్డి, ఆచార్య మురళీమోహన్, డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని తాపీమేస్త్రీ మృతి



సత్తార్ (పాతచిత్రం)

ఉప్పలపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే : గుర్తు తెలియని వాహనం ఢీకొని తాపీ మేస్త్రీ మృతి చెందిన ఘటన ఇది. ఎస్సై మిరాజ్ కథనం ప్రకారం.. ఉప్పలపాడుకు చెందిన షేక్ సత్తార్(58) తాపీ మేస్త్రీగా పని చేస్తున్నారు. శనివారం తక్కెళ్లపాడులో షేక్ బాజి వద్ద పనికి వెళ్లారు. పని పూర్తి అయిన తరవాత బాజి తన ద్విచక్ర వాహనంపై సత్తార్‌ను ఉప్పలపాడులో దించేందుకు బయలుదేరారు. మార్గమధ్యలో బండిలో పెట్రోల్ లేక ఆగిపోయింది. తక్కెళ్లపాడు సిబార్ వద్ద ఉన్న పెట్రోల్ బంకుకు ద్విచక్ర వాహనం తీసుకెళ్తున్నారు. వాహనం కుడి వైపు సత్తార్ ఉండటంతో తెనాలి వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని కారు వేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందారు. ఘటనా స్థలికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నకిలీ పాస్‌పోర్ట్‌తో ప్రయాణించిన వ్యక్తి అరెస్టు

హైదరాబాద్, న్యూస్‌టుడే: నకిలీ పాస్‌పోర్ట్‌తో ప్రయాణించిన ఓ వ్యక్తిని భద్రతాధికారులు అరెస్టు చేసిన సంఘటన శంషాబాద్ విమానాశ్రయంలో శనివారం చోటు చేసుకుంది. ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన షాజహాన్ గతంలో సౌదీ అరేబియాలోని రియాద్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అబ్దుల్ హకీం పాస్‌పోర్ట్‌పై తన ఫొటోను పెట్టుకుని సౌదీ అరేబియన్ ఎయిర్‌లైన్స్ విమాన సర్వీస్‌లో స్వదేశానికి బయల్దేరాడు. శంషాబాద్ విమానాశ్రయంలో దిగిన షాజహాన్ ప్రవర్తనపై అనుమానం వచ్చిన ఇమ్మిగ్రేషన్ అధికారులు క్షుణ్నంగా తనిఖీలు చేయగా నకిలీ పాస్‌పోర్ట్‌గా గుర్తించారు. ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.